నేటి దినపత్రిక
సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
ఆదివారం 29 అక్టోబర్ 2023 : పేజీలు 11

# చంద్రగ్రహణంతో వెల్లాల ఆలయం మూసివేత

## -నేడు ఆలయ శుద్ధి సంప్రోక్షణతో దర్శనం ప్రారంభం



**రాజుపాళెంమేజర్ న్యూస్:** త్రేతా యుగం నాటి చరిత్ర కలిగిన వెల్లాల శ్రీ చెన్నకేశవ సంజీవ రాయ స్వామి ఆలయాన్ని పాక్షిక చంద్రగ్రహణం కారణంగా శనివారం సాయంత్రం మూసి వేశారు ఉదయం స్వామివారికి జరగవలసిన నిత్య కైంకర్యాలను పూజలను నిర్వహించారు ఆదివారం ఉదయం యధావిధిగా ఆలయ శుద్ధి సంప్రోక్షణ స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు అనంతరం దర్శనానికి భక్తులను అనుమతిస్తామని అర్చకులు తెలిపారు అదేవిధంగా ఈ ఆలయానికి అనుబంధంగా ఉన్న శ్రీ భీమలింగేశ్వర స్వామి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాలను కూడా గ్రహణం కారణంగా మూసివేశారు.

### చంద్రబాబును 50 రోజులుగా జైల్లో ఉంచడం

# హేయమైన చర్య

## - వైసీపీకి గడ్డుకాలం దగ్గర పడింది
## -రాయచోటి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి రమేష్ కుమార్ రెడ్డి



**అన్నమయ్య బ్యూరో మేజర్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ కేసుల పేరుతో 50 రోజులుగా జైల్లో ఉంచడం హేయమైన చర్య అని మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ నాయకులు ఇంచార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పై కోర్టులో విచారణ సక్రమంగా జరగకుండా వైసిపి నాయకులు అడ్డుగా పదే పదే పిటిషన్లు వేయడం దారుణం అన్నారు. రోజురోజుకీ చంద్రబాబు ఆరోగ్యం దెబ్బతింటున్న సామాన్యుడికి జరిగే న్యాయం సైతం మా అధినేతకు జరగడం లేదుని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు కు కనీస హక్కులు లేకుండా చేయడం దుర్మార్గం మైన చర్య అన్నారు. వైసిపి ప్రభుత్వం తన కార్యకర్తల కోసం భూపందేరం మొదలుపెట్టింది అన్నారు. నిరుపేదలకు ఇవ్వాల్సిన భూములు వైసీపీ పెద్దల కుటుంబ సభ్యులకు చెందుతున్నాయి అన్నారు. వైసిపి ప్రభుత్వం లోని ఎమ్మెల్యేలు ,ఎంపీలు అభివృద్ధి పనులలో భారీగా కమిషన్లు గుంజుతున్నారు అన్నారు. రైతులకు ఇచ్చే పనిముట్ల, ట్రాన్స్ఫార్మర్ల, ధరలు సైతం విపరీతంగా పెంచి అన్నదాతల నడ్డి విరుస్తున్నారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించకుండా చంద్రబాబును జైల్లో పెట్టారు అన్నారు. తన భద్రతపై చంద్రబాబు రాసిన లేక పై వైసీపీ నేతలు వ్యంగ్యంగా మాట్లాడడం సిగ్గుమాలిన చర్య అన్నారు. టిడిపి

మిగతా 2లో

# సిరులు కురిపించే పంట... ఆయిల్ పామ్

## -ఆయిల్ పామ్ పంటసాగుపై అవగాహన సదస్సులో కలెక్టర్ వి.విజయ్ రామరాజు




**కడప, మేజర్న్యూస్:** జిల్లాలో సాగుబడికి అనువైన ఆయిల్ పామ్ పంట సాగు ద్వారా.. సిరులు కురిపించే దిగుబడితో పాటు, రైతులకు లాభదాయకమైన మార్కెటింగ్ సదుపాయం అందనుందని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామ రాజు తెలిపారు. శనివారం కలెక్టరేట్ స్పందన హాలులో జిల్లా ఉద్యాన శాఖ, సువెన్ ఆగ్రో ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాలో నూతన పంటగా ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తూ జిల్లా రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తోపాటు రాష్ట్ర ఉద్యాన సలహాదారు పి. శివప్రసాద్ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలిసభ్యులు బలరామిరెడ్డిలు హాజర య్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ జిల్లాలో నూతనంగా ఆయిల్ పామ్ పంటను సాగు చేసేందుకు ప్రోత్సహించడం జరుగుతోందన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను జిల్లాలోని బి.మఠం, మైదుకూరు, ప్రొద్దుటూరు, అవదూత కాసినాయన, పులివెందుల మండలాల్లో మొత్తం 200 హెక్టార్లలో ఉద్యాన పంటగా ఆయిల్ పామ్ పంటను సాగు చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించడం జరిగిందన్నారు. ఎన్.ఎం.ఈ.ఓ – ఓపీ పథకం ద్వారా ఈ పంట సాగుకు కేంద్ర ప్రభుత్వం రైతులను ప్రోత్సహిస్తోందన్నారు. ఈ పంటసాగు ద్వారా రైతులకు ఎన్నో ప్రయోజనాలు చేకూరనున్నా యన్నారు. రైతులకు ప్రయోజనం చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా అనేక రాయితీలను ప్రకటించిందన్నారు. మొక్కలు నాటిన 4 సంవత్సరాల నుంచి 30 సంవత్సరాల వరకు నిరంతర ఆదాయాన్ని అందిస్తాయన్నారు. పంట సాగుకు ప్రభుత్వ రాయితీలు అందించడంతో పాటు పంట దిగుబడి వచ్చాయక దళారీల ప్రమేయం లేకుండా ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే కంపెనీ వారి నుండి నేరుగా ఫలసాయాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. దాదాపు అన్ని రకాల నేలలకు ఈ పంట అనుకూలం అని నీరు నిలువని లోతైన ఒండ్రు నేలలు, అధిక సేంద్రీయ పదార్థం కలిగి, నీరు తేలికగా ఇంకిపోయే స్వభావాన్ని కలిగిన నేలలు ఈ మొక్కల సాగుకు అనుకూలం అన్నారు. అనంతరం సబ్సిడీతో ప్రభుత్వం మంజూరు చేసిన ఆయిల్ పామ్ మొక్కలను రైతులకు పంపిణీ చేసే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సువెన్ ఆగ్రో ఇండస్ట్రీస్ జీఎం పి.ఎం. కొండారెడ్డి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రాజీవ్ మైఖేల్, జిల్లా వ్యవసాయ శాఖాధికారి నాగేశ్వరరావు, వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు, ఔత్సాహిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శనీయం

## -కలెక్టర్ గిరిష పిఎస్




**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శనీయమని, వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని జిల్లా కలెక్టర్ గిరిష పిఎస్ పేర్కొన్నారు. శనివారం స్థానిక రాయచోటిలోని కలెక్టరేట్‌లో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ గిరిష పిఎస్ ముఖ్య అతిథిగా హాజరై వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గిరిష పిఎస్ మాట్లాడుతూ నేడు మహర్షివాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగ గా జరుపుకుంటు న్నామన్నారు. కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు అని తెలియజే యడానికి వాల్మీకి మహర్షి ఒక ఉదాహరణ అని, బోయ వర్గానికి చెందిన వాల్మీకి రామాయణాన్ని రచించి మహర్షి అయ్యాడన్నారు. వాల్మీకి జీవితాన్ని మనం స్ఫూర్తిగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడిచి మన జీవిత లక్ష్యాలను ఉన్నతంగా తీర్చి దిద్దుకోవాలన్నారు. హిందూ ఇతిహాస గ్రంథమైన రామాయణాన్ని 24 వేల శ్లోకాలతో మరియు ఏడు కాండాలతో రచించాడని తెలిపారు. ఒక మనిషి ఏ విధంగా జీవించాలో రామాయణం మనకు తెలుపుతుందని ఈసందర్భంగా పేర్కొన్నారు. సంస్కృత సాహిత్యంలో మొట్ట మొదటి శ్లోకం మనకు అందించిన మహనీయుడు మన మహర్షి వాల్మీకి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సత్యనారాయణ, ఏవో బాలకృష్ణ, జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ అధికారి సందప్ప, తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల్లో ఎండగడుతాం



**రాయచోటి, మేజర్ న్యూస్:**ఎన్డిఏ ప్రభుత్వం తొమ్మిదిన్నరేళ్లగా దేశాన్ని పూర్తిగా ప్రైవేటీకరించి దేశ సంపద మొత్తాన్ని కేంద్రంలోని బిజెపి పాలనలో తమకు కావలసిన వ్యక్తులకు, కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టిందని, మతం పేరిట ప్రజలను వేరు చేస్తున్నారని, ప్రలోభాలతో, నిర్బంధాలతో ప్రతిపక్షాలను బలహీన పరుస్తున్నారని డిసిసి అధ్యక్షుడు షేక్అల్లాబకష్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగం పట్ల విశ్వాసం లేదు, న్యాయ వ్యవస్థల పట్ల గౌరవం లేదు, ఎస్సీ ఎస్టీ మైనారిటీలను కేవలం ఓటు బ్యాంకులుగా చూసే నీచాతి నీచమైన పాలన సాగుతుంది. అధికారం మొత్తం ఒకరిద్దరు చేతుల్లోనే కేంద్రీకృతమైందని, మంత్రులు ఉత్సవ విగ్రహాలుగా మారారని స్థానిక సంస్థలు నిర్వీర్యం అయిపోయాయి అని ఆయన చెప్పారు.అన్నమయ్య డిసిసి అధ్యక్షుడు గా పదవి స్వీకరించిన తర్వాత శనివారం తమపార్టీకార్యాలయంలోమొదటి సారిగా ప్రెస్ మీట్ ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి, బిజెపి ల పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, చీకటి పాలన సాగుతుందని, వ్యక్తి స్వేచ్ఛ నశించి పోయిందని ఆయన అన్నారు.పిసిసి మార్గదర్శకత్వంలో త్వరలో జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాలకు చెందిన కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఎక్కడిక్కడ యాత్రలు సాగుతాయి. ప్రజలను చైతన్య పరచడమే లక్ష్యంగా సాగే ఈ యాత్రలను విజయవంతం చేద్దాం. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలలో ఎండగడుతాం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి, చిన్నమండెం మండల అధ్యక్షులు రమణ, నూరుల్లా పాల్గొన్నారు.

## రాష్ట్ర అవతరణ నవంబర్ 1న జరపడం సమంజసం కాదు



**వేంపల్లె మేజర్ న్యూస్:**రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నవంబర్ 1న జరపడం సమంజసం కాదని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. శనివారం కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని అక్టోబరు 1 న జరపడం సమంజసం అని, అప్పుడే అమరజీవి పొట్టిశ్రీరాములు ఆత్మకు శాంతి లభిస్తుందన్నారు. ఆయన ఆత్మ బలిదానం కారణంగా 1953 అక్టోబరు 1న రాయలసీమ, కోస్తాంధ్రతో కూడిన ఆంధ్రరాష్ట్రం అవతరించిందన్నారు. రాష్ట్రానికి అక్టోబర్ 1 పుట్టిన రోజు, నవంబర్ 1 పెళ్లి రోజు, జూన్ 2 విడాకుల రోజుగా తులసిరెడ్డి వ్యాఖ్యానించారు. పుట్టిన రోజు పండుగను పుట్టిన రోజునే జరుపుకోవాలని, అలా కాకుండా పెళ్లి రోజున జరుపుకోవడం భావ్యం కాదన్నారు. అది కూడా విడాకులనంతరం మునుపటి పెళ్ళి రోజున పుట్టిన రోజు జరుపుకోవడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్రమణ్యం, రామకృష్ణ, ధ్రువ, నరసింహారెడ్డి, ఉత్తన్న , బద్రీ, రాఘవయ్య, శివ, వేమయ్య, సుబ్బరాయుడు, వినయ్, రవి, బద్రీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యకు మించిన ఆస్తి మరొకటి లేదు

### -జిల్లా సమగ్ర శిక్ష పథక అధికారి డా.అంబవరం ప్రభాకర్ రెడ్డి

**కడప బ్యూరో, మేజర్న్యూస్:** బ్రహ్మంగారి మఠం మండలంలోని రేకలకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి అక్కడ ఉండే విద్యార్థులతో సమావేశమై జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ సమాజంలో విద్యకు మించిన ధనము మరొకటి లేదని అదే విధంగా సమాజం మరింత పురోగతి చెందాలన్న కుటుంబాలలో పేదరికం పోవాలన్నా కుటుంబాలలో సఖ్యత ఉండాలన్న చదువు ఒకటే మార్గమని చదువుకు మించిన ఆస్తి మరొకటి లేదని ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యం తోటి ఆశయం తోటి అనుకున్న స్థానం కోసం పోటీపడి ప్రయత్నం చేయాలని కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని అదే విధంగా పాఠ్య పుస్తకాలే కాకుండా సమాజం గురించి సమాజంలో జరిగే సంఘటన గురించి పేదరికం గురించి మరియు మీ తల్లిదండ్రుల గురించి చదవాలని వారు పడే కష్టాలను ఇబ్బందులను గుర్తించాలని తెలిపారు.అదేవిధంగా ప్రతి విద్యార్థి భవిష్యత్తులో రాణించాలంటే చదువు పైన మనసు ,దృష్టి నిమగ్నమై మన మనస్సును మన మైండ్ ను అదుపులో ఉంచుకొని మన మనస్సు పరధ్యానం కాకుండా చేయవలసిన విషయాల పైన దృష్టి పెట్టి విజయం సాధించాలన్నారు అదేవిధంగా కోపాలను అదుపులో పెట్టుకొని సున్నితమైన మనస్తత్వాన్ని విడనాలని ఆయన తెలిపారు అదేవిధంగా ప్రతి విద్యార్థి అనుకున్న లక్ష్యం నెరవేరాలంటే ఆత్మవిశ్వాసం తోటి ధైర్య సాహసాల తోటి ప్రయత్నం చేయాలని ఆ ప్రయత్నంలో సఫలీకృతం అవుతారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుబ్బారాయుడు, ఉపాధ్యాయులు శశిధర్ ,శ్రీనివాసులు, ఉమామహేశ్వర రావు, ఓబులేసు, తల్లితండ్రుల కమిటీ చైర్మన్ గురప్ప,చక్రపాణి సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## దువ్వూరులోని రోడ్డును బాగు చేయండి

### - అధికారులకు వినతి పత్రలు



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన దువ్వూరులోని ప్రొద్దుటూరుకు వెళ్లె రోడ్డు చాలా అద్వాన్నంగా ఉందని ఆ రోడ్డును బాగు చేయాలని ఎంపిడిఓ జగదీశ్వర్ రెడ్డి, తాసిల్దార్ రామకుమారి, సర్పంచ్ దండు చెన్నరాయులకు వినతిపత్రం అందజేశారు. శనివారం ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపీడీవో జగదీశ్వర్ రెడ్డికి, తాహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రమా కుమారికి, పంచాయతీ కార్యాలయంలో సర్పంచి చెన్నరాయుడుకి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆరవేటి హరికృష్ణ, బిజెపి మండల అధ్యక్షులు అమ్మిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గ్రామస్తులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ మధ్యన వేసిన గ్రావెల్ రోడ్డు చాలా అధ్వానంగా తయారయింది. ఈ రోడ్డు వెంబడి నిరంతర వాహన, ప్రయాణ దారులు ఎక్కువగా ఉండడం వల్ల దెబ్బతింటోందన్నారు.ఈ రోడ్డు నందు స్కూలు ఉండడంతో నిరంతరం వందల సంఖ్యలో పాదచార్యులు, విద్యార్థులు నడవాల్సి ఉంది. అంతేకాక ఈ రోడ్డు వెంబడి వేర్ హౌస్లు, స్కూల్లు, పెట్రోల్ బంక్, వ్యాపార సముదాయాలు, కాంప్లెక్స్లు, మద్యం దుకాణాలు మొదలగున్నవి ఉన్నాయన్నారు.ఇలా చెప్పుకుంటూ పోతే ప్రొద్దుటూరు నుండి హైదరాబాద్ కు వెళ్లే బస్సులు అనేకం. ఇంత రద్దీగా ఉన్నటువంటి దువ్వూరు –ప్రొద్దుటూరు రోడ్డు నందు ఏమాత్రం ముందు జాగ్రత్తగా ఆలోచించకుండా ఈ గ్రావెల్ రోడ్డు వేయడమేంటని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అంతేకాకుండా స్థానిక బాటసారులు ఏమంటున్నారంటే వర్షం వచ్చి నీరు నిలిచిన పర్లేదు కానీ ఈ గ్రావెల్ రోడ్డు మాకొద్దు బాబు అని నమస్కరిస్తున్నారు. వర్షం నీరు నిలుస్తున్న కారుణముగా పంచాయితీ వారు ఈ గ్రావెల్ రోడ్ ను వేసారు. వర్షం పడినప్పుడు ఎక్కువగా వర్షం నీరు నిలుస్తున్న కారునంగా వాహనదారులు, బాటసారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షపు నీరు నిలుస్తున్న కారునంగ విష జ్వరాలు వస్తున్నాయి. దీనికి పంచాయితీ వారు శాశ్వత పరిష్కారము చూపాలి అని దువ్వూరు గ్రామస్తులు కోరుచున్నారు. సర్పంచ్ చెన్నారాయుడు మాట్లాడుతూ ఆర్ అండ్ బి అధికారులు 36 లక్షల రూపాయలు నిధులతో సిమెంట్ రోడ్డు వేసేందుకు మంజూరు చేశారని కొన్ని రోజుల్లోనే సిమెంట్ రోడ్డును మొదలు పెడతారని ఆయన తెలిపారు.

## జగన్ను తిరిగి సీఎంగా గెలిపించుకోవాల్సిన అవసరం ఉంది

### - ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాష




**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** మనం జగన్ ను తిరిగి సీఎంగా గెలిపించుకోవాల్సిన అవసరం రాష్ట్ర ప్రజలపై ఉందని ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాష తెలిపారు. శనివారం పట్టణంలోని వైవిఆర్ పంక్షన్ హాల్ నందు జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్ర ప్రారంభ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ జగన్ ను తిరిగి సీఎంగా గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలను రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చేసినందుకు వారికి మరింత బాధ్యత వుందని వివరించారు. కావున 2024లో రాష్ట్ర ప్రజలంతా 175 స్థానాలలో వైసీపీని గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన తరగతుల వారు ఆర్థికంగా, రాజకీయంగా వైసీపీ హయాంలోనే అభివృద్ధి చెందారని తెలిపారు. గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలోనే విద్యా, ఆరోగ్యం, వ్యవసాయం వంటి రంగాలను పటిష్ఠపరిస్తే ఆయన తనయుడు జగన్ మోహన్ రెడ్డి కూడా అదే బాటలో పయనిస్తున్నాడని వివరించారు. 2014లో టిడిపి జనసేన, భాజపా ఉమ్మడి మేనిఫెస్టోలో 10 శాతం కూడా అమలు చేయకపోతే, వైసీపీ మాత్రం 98 శాతం అమలు చేసిందని పేర్కొన్నారు. మాజీ ఎంపీ బుట్టా రేణుక మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ హయాంలో జరిగిన సంక్షేమం, అభివృద్ధి గురించి ప్రజలందరికి తెలపాల్సిన అవసరం వుందని సామాజిక సాధికార బస్సుయాత్ర నిర్వహిస్తున్నామని వివరించారు. రాష్ట్రంలో బిసిల కుల గణన చేపట్టడం శుభపరిణామమన్నారు. వైసీపీ హయాంలోనే సమ న్యాయం జరిగిందని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. కులమతాలకతీతంగా రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలను రాజ్యాధికారంలో సమాన అవకాశాలు కల్పించిందని వైసీపీ ప్రభుత్వమని వివరించారు. ఈ బస్సుయాత్ర నాలుగున్నర సంవత్సరములలో వైసీపీ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం ప్రజల దృష్టికి తీసుకెళ్లి తిరిగి సీఎం జగన్ ను గెలిపించుకోవాల్సిన అవసరం వివరించేందుకని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## హేయమైన చర్య

**(మొదటి పేజీ తరువాయి)**కార్యకర్తల ఓట్లు తొలగిస్తూ రాబోయే ఎన్నికల్లో గెలుపొందేందుకు నీచ రాజకీయాలకు తెగబడుతింది అన్నారు.వైసీపీలోని కొంతమంది పనికిమాలిన మంత్రులు చంద్రబాబును జైలు నుంచి బయటకు రానీయకుండా చేస్తామనడం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు.చంద్రబాబు బయటకు వచ్చిన వెంటనే యువగలం పాదయాత్ర తో పాటు చంద్రబాబు రాష్ట్ర వ్యాప్త పర్యటనలు కొనసాగుతాయి అన్నారు. వైసిపి అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని రాబోయే ఎన్నికలలో తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.త్వరలోనే వైసిపి కి గడ్డుకాలం వస్తుందన్నారు.ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా, కూనాసి సుబ్బరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ అనుచరిడిపై కత్తితో దాడి



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** స్థానిక వైఎస్సార్ కాంగ్రేస్ పార్టీకి చెందిన అనుచరుడు బెనర్జీపై టిడిపి పార్టీకి చెందిన భరత్ అనే వ్యక్తి కత్తితో తీవ్రంగా దాడి చేసి పరారైనట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. వైఎస్సార్ కాంగ్రేస్ పార్టీకి చెందిన అనుచరుడు బెనర్జీ తన ద్విచక్ర వాహణంలో గాంధీరోడ్డులోని మదూరు కాలువ ద్దకు రాగానే భరత్ అనే వ్యక్తి ద్విచక్ర వాహణంలో వచ్చి బెనర్జీ తలపై వేట కొడవలితో విచక్షణా రహితంగా నరికి అక్కడి నుండి తన ద్విచక్ర వాహణంలో పరారు అయ్యాడు. తీవ్రంగా గాయపడిన బెనర్జీని చికిత్సనిమిత్తం ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం కర్నూలుకు తరలించినట్లు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని ఈ దాడి వ్యక్తిగత కారణాల వల్ల జరిగిందా లేక రాజకీయంగా దాడి జరిగిందా అన్న కోణంలో విచారణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సంఘటనా స్థలాన్ని ఇంచార్జ్ డీఎస్పీ నాగరాజు పరిశీలించి ఎస్ఐని అడిగి వివరాలు తెలుసుకున్నారు.

## కారు సహా 2.50 లక్షల కర్ణాటక మద్యం సీజ్



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :**కారు సహా 2.50 లక్షల విలువ చేసే కర్ణాటక మధ్యాన్ని ఎస్ ఈ బి పోలీసులు సీజ్ చేసి ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. నిధితుల అరెస్టుకు సంబంధించి మదనపల్లి ఎస్సీబీ సీఐ శ్రీహరి రెడ్డి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. కర్ణాటక రాష్ట్రం నుంచి కారులో కర్ణాటక మద్యం బి.కొత్తకోట మండలం, నాయునిబావి మీదుగా మదనపల్లికి తరలిస్తున్న మదనపల్లి మండలం సిటిఎంకు చెందిన కృష్ణప్ప కొడుకు కే.జయ కుమార్, రామచంద్ర కొడుకు శ్రీహరి కర్ణాటకలో మద్యం కొని కొత్తకోట మీదుగా వస్తుండగా అదుపులోకి తీసుకున్నామన్నారు. కారు సహా కర్ణాటక మద్యం సీజ్ చేసి ఇద్దరిని అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు.

## రైతు భరోసా నూతన భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**పెనగలూరు మేజర్ న్యూస్ :**శనివారం ఉదయం నల్లపురెడ్డిపల్లి గ్రామం నందు 40 లక్షల రూపాయల వ్యయంతో నూతన సచివాలయ భవనం, మరియు,21.80 లక్షల రూపాయల వ్యయంతో రైతు భరోసా కేంద్రం,భవనాలను, ప్రారంభించిన ప్రభుత్వ విప్ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డి , ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహామండలీ చైర్మన్ సుకుమార్ రెడ్డి,జడ్పిటిసి సుబ్బరాయుడు, మండల కన్వీనర్ చక్రపాణి,జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు,శ్రీనివాసులు రెడ్డి, మాజీ సర్పంచ్ సానరెడ్డి లేబాకు వెంకట రెడ్డి, లెక్చర్ సుబ్బారెడ్డి మాజీ ఎంపీటీసీ వెంకట రెడ్డి, బోర్ రామచంద్ర రెడ్డి,నరసింహారెడ్డి,పాలగిరి ఓబుల్ రెడ్డి నాగసుబ్బారెడ్డి, రామచంద్ర రెడ్డి, కసిరెడ్డి సుబ్బారెడ్డి, భాస్కర్ రెడ్డి సుబ్బారెడ్డి ఎంపీడీఓ వరప్రసాద్, సచివాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## భారీ భద్రత మధ్యపుల్లంపేటలో ఆక్రమణల తొలగింపు



పుల్లంపేట మేజర్ న్యూస్ పుల్లంపేట మండల కేంద్రంలో పుల్లంపేట చిట్వేలి మార్గంలో రోడ్డుకి ఇరువైపులా ఉన్న ఆక్రమణ లను గతంలో తొలగించిన విషయం విధితమే. గతంలో ఆక్రమణల తొలగింపు సమయంలో కొంతమేర మిగిలి ఉన్న ఆక్రమణలను శనివారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పుల్లంపేట తాహాసిల్దార్ నరసింహ కుమార్ ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో అక్రమ నిర్మాణాలను తొలగించారు. ఈ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పుల్లంపేట చిట్వేలు మార్గంలోని ఆర్ అండ్ బి కి సంబంధించిన రహదారి సర్వే నెంబర్లో నిర్మాణాలు జరిగాయని, ఆ సమయంలో మిగిలి ఉన్న వాటిని శనివారం తొలగించేందుకు ప్రయత్నం చేశామని వారు తెలియజేశారు. స్వచ్ఛందంగానే ఆక్రమనలు తొలగించుకోవాలని రెండు నెలల సమయం ఇచ్చినా కొందరు మాత్రం స్పందించక పోవడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిబంధనల మేర వ్యవహరిస్తున్నామని వారు తెలియజేశారు. పూర్తిగా ఆక్రమణలు తొలగించి రోడ్డు నిర్మాణానికి అవసరమైన ఆర్అండ్బి స్థలాన్ని చూపించడం తమ డ్యూటీ అని తాహాసిల్దార్ నరసింహా కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐ నరసింహారావు, ఎస్సై రఘురాం, ఇతర పోలీసు అధికారులు, విద్యుత్ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, రెవిన్యూ అధికారులు , ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా తయారీలో బిఎల్ఓ పాత్ర కీలకం



**చెన్నూరు మేజర్ న్యూస్:** ఓటరు జాబితా తయారీ సర్వేలో బిఎల్ఓల పాత్ర కీలకమని కమలాపురం నియోజకవర్గ ఏలోక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్ఓ) చంద్రమోహన్ అన్నారు. శనివారం మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అలీఖాన్ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది,బూత్ స్థాయి అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ స్థాయి అధికారులు ఓటరు చేర్పులు, మార్పులు, తొలగింపు అంశంలో పరిశీలన పక్కాగా ఉండాలని స్పష్టం చేశారు. బిఎల్ఓలు ఇంటి ఇంటికివెళ్లి పరిశీలనచేసిన తరువాత తొలగింపులు,మార్పులు చేర్పులు చేయాలని సూచించారు. తొలగింపు, చేర్పులు మార్పులలో ఫారం 6,7,8 అప్లికేషన్ కీలకమన్నారు. సరైన ఓటరు జాబితా తయారీలో నిర్లక్ష్యం వహిస్తే ఎన్నికల కమిషన్ నిబంధనలకు లోబడి బి ఎల్ ఓ లు అధికారులు చర్యలకు గురి కాగలరని సూచించారు. సర్వేలో రిజిస్టర్ పక్కాగా ఉండాలన్నారు. అనంతరం ఆయన బిఎల్ఓలకు బిఎల్ఓ కిట్లను అందచేశారు. ఈ సమావేశంలో రెవెన్యూ సిబ్బంది,విఆర్ఓలు,బిఎల్ఓలు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షతో పేద ప్రజల జీవితాల్లో వెలుగులు

### -మండల ప్రత్యేక అధికారి ప్రభాకర్ రెడ్డి



**సిద్దవటం మేజర్ న్యూస్:**జగనన్న ఆరోగ్య సురక్షతో పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందని మండల ప్రత్యేక అధికారి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మండలంలోని పెద్దపల్లి గ్రామ పంచాయతీ భాకరాపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం సర్పంచ్ తుర్రా చిన్నక్క అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైద్యులు 530 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని విధంగా గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు ఆరోగ్యం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం ఒక చారిత్రత్మాక నిర్ణయమన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షలో నయం కాని జబ్బులు ఉన్నత వైద్యం కోసం ఆరోగ్య శ్రీ కి రెఫర్ చెయ్యడం జరిగిందన్నారు. అలాగే కంటి వైద్య పరీక్షలు చేయించుకుని ఆపరేషన్లు అవసరమైన వారికి ఆపరేషన్లు చేయించడం జరుగుతుందన్నారు. సిద్దవటం మండలంలోని 10 గ్రామ సచివాలయాల్లోని ప్రజల టచ్ ఫోన్లలో ఆయా వాలంటీర్లు ఆరోగ్య శ్రీ యాప్ ను డౌన్లోడ్ చేయించాలన్నారు. మండలంలోని 10 గ్రామ సచివాలయాల పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పూర్తయ్యిందన్నారు. అనంతరం ఆయన రోగులకు జగనన్న ఆరోగ్య సురక్ష కిట్టును అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ శ్రీవిద్య, అంగన్వాడీ కార్యకర్తలు, మహిళా సంరక్షణ కార్యదర్శి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహారం స్టాల్ పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జవహర్ బాబు, తహసీల్దార్ లక్ష్మీదేవి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ యేకుల రాజేశ్వరి రెడ్డి, వైసీపీ నాయకులు తుర్రా ప్రతాప్, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ రెడ్డి, వీఆర్వో నాని, వైద్యులు, వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్సీపీ పతనం ఖాయం



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** వచ్చే శాసనసభ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ పతనం ఖాయమని జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి పేర్కొన్నారు. శనివారం పట్టణంలో 9వ వార్డులో జనార్దన్ ఆధ్వర్యంలో జనంలోకి జనసేన పట్టణ బాట కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా రాందాస్ చౌదరి సమక్షంలో అధిక సంఖ్యలో యువత పార్టీలో చేరారు. వారికి జనసేన కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాందాస్చౌదరి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ సిద్దాంతలను, గాజుగ్లాసు గుర్తును ప్రజల్లోకి తీసుకెళ్లడం జరుగుతుందని,జనసేన-టీడీపీ పార్టీలు కలసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని,నిజం గెలిచి చంద్రబాబు నాయుడు బయటకు వస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం,రాష్ట్ర చేనేత విభాగ నాయకులు అడపా సురేంద్ర,జిల్లా జాయింట్ సెక్రటరీ గజ్జల రెడ్డెప్ప,రూరల్ మండల అధ్యక్షులు గ్రానైట్ బాబు,చంద్రశేఖర,రెడ్డెమ్మ,గడ్డం లక్ష్మీపతి,అర్జున,జవిలి మోహన్ కృష్ణ,నారాయణ స్వామి,లవన్న,విజయ్ కుమార్,పవన్, జంగాల గౌతమ్,జై శేఖర్,నగేష్,నరేష్,వినోద్ కుమార్,బండి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో సామాజిక విప్లవం జగనన్నతోనే సాధ్యం




**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :**రాష్ట్ర చరిత్రలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు రాజ్యాధికారం కల్పించి సామాజిక విప్లవాన్ని తెచ్చిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డి దేనని ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజాద్ భాష పేర్కొన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సామాజిక సాధికార బస్సుయాత్ర బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా ఒరగబెట్టిన చంద్రబాబు బీసీలకు చేసిందేమీ లేదన్నారు బడుగు బలహీన వర్గాలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకున్నారే తప్ప వారి అభివృద్ధికి ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు వైసిపి అధికారం చేపట్టిన నాటి నుండి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో సామాజిక విప్లవాన్ని తెచ్చారన్నారు బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు పెద్దపీట వేస్తూ రాజ్యాధికారం కల్పించిన ఘనత జగన్ దేనని అన్నారు. గతంలో ఎస్సీలలో ఎవరైనా పుట్టాలని కోరుకుంటారా అన్న చంద్రబాబు మాటలను ఆయన గుర్తు చేశారు అలాగే నాయి బ్రాహ్మణులను మీ తోక కోస్తాం అని బెదిరించిన సంగతులు గుర్తు చేశారు. సీఎం జగన్ నా బిసి నా మైనారిటీ నా ఎస్సీ నా ఎస్టి అని సంబోధించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ అని అన్నారు. బడుగు బలహీన వర్గాలను అన్నింటిని రాజ్యాధికారం వైపు నడిపిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అని అభిప్రాయపడ్డారు రాష్ట్రంలో ఎన్నో ఉన్నతమైన పదవులను కట్టబెట్టి బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచారన్నారు. అందుకు ప్రత్యక్ష సాక్షి తానేనని మైనారిటీ వర్గానికి చెందిన తనను రెండుసార్లు ఎమ్మెల్యేగా మంత్రిగా అవకాశం ఇస్తూ ఉప ముఖ్యమంత్రి పదవిని కట్టబెట్టడం రాష్ట్ర చరిత్రలోనే ప్రథమమని పేర్కొన్నారు. రాష్ట్రంలో పేద ప్రజలను నమ్ముకున్న వ్యక్తి సీఎం జగనన్నారు ఈ సందర్భంగా సీఎం జగన్మోహన్ రెడ్డికి అండగా ఉండాల్సిన అవసరం ఆవశ్యకత మనందరికీ ఉందన్నారు. 2024 సంగ్రామంలో పేదలకు పెత్తందారులకు పోరు జరుగుతోందని తెలిపారు పేదల పక్క సీఎం జగన్ ఉండగా పెత్తందారులకు అండగా చంద్రబాబు నాయుడు జనసేన పవన్ కళ్యాణ్ నిలిచారన్నారు. పేదలపై పెత్తనం చెలాయించేందుకే పెత్తందారులు ఏకమయ్యారని పేర్కొన్నారు రాష్ట్రంలో తిరిగి ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత బడుగు బలహీన వర్గాలపై ఉందన్నారు మన భవిష్యత్తుకై జగన్ కు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.



## ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశం

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రాయచోటి మండలంలోని రాయచోటి పట్టణంలో శనివారం ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో నందు వాలంటీర్ సర్వే మరియు పాఠశాల సర్వే తేడా గురించి సూచనలు మరియు వాటిపైన అమలు చేసే అంశాల మీద జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరామ్ పురుషోత్తం ప్రధానోపాధ్యాయులు కు సమావేశం నందు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ సమావేశం నందు డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ వరలక్ష్మి ,రాయచోటి మండల విద్యాశాఖ అధికారులు, బాలాజీ నాయక్ నాగేంద్ర రెడ్డి,మండల అభివృద్ధి అధికారి, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## కారణజన్ముడు వాల్మీకి మహర్షి

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:**వాల్మీకి మహర్షి జయంతిని పురస్కరించుకొని లక్కిరెడ్డిపల్లి లో బీసీ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ భరత్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకి మహర్షి కారణజన్ముడని శ్రీరాముని జీవిత చరిత్రను రామాయణం రూపంలో దేశ ప్రజలకు అందించిన దైవాంశ సంభూతుడు అని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ వైస్ చైర్మన్ విజయభాస్కర్ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రచించిన రామాయణంలో పుత్ర వాత్సల్యాన్ని అన్నదమ్ముల అనురాగాన్ని భార్యాభర్తల బంధాలు ఏవిధంగా ఉండాలో చాలా చక్కగా వివరించారు అన్నారు. ఈ కార్యక్రమంలో రమణ గురుస్వామి, పి. వెంకటస్వామి, బసయ్య, రవి, రాజా, హరి, రమణయ్య, సుబ్బయ్య, కృష్ణ, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి



కడప,మేజర్న్యూస్: వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శనీయమని వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని డి.ఆర్.ఓ గంగాధర్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ లోని స్పందన హాల్లో వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డి.ఆర్.ఓ గంగాధర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డి.ఆర్.ఓ గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం బీసీల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. నేడు మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాలను మనం రాష్ట్ర పండుగ గా జరుపుకుంటున్నామన్నారు.కృషి ఉంటే మనుషులు ఋషులవుతారని వాల్మీకి జీవిత చరిత్ర తెలియచేస్తుందన్నారు. మహనీయులు వాల్మీకి జీవితాన్ని మనం ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడిచి తమ జీవిత లక్ష్యాలను ఉన్నతంగా తీర్చి దిద్దుకోవాలన్నారు. మొట్ట మొదటి శ్లోకం మనకు అందించిన మహనీయుడు మన మహర్షి వాల్మీకి అని కొనియాడారు. ఆది కవి వాల్మీ రామాయణంలో దాదాపు ఇరభై నాలుగు వేల శ్లోకాలు రాశారని, అందరూ వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని దైనందిన జీవితంలో స్ఫూర్తితో జీవించాలన్నారు.వేల సంవత్సరాల క్రితమే జ్ఞానం ఒకరి సొత్తు కాదని, కృషి చేస్తే జ్ఞాన సముపార్జన ఎవరికైనా సాధ్యమే అని, అది బోయ వర్గానికి చెందిన మహర్షి వాల్మీకి విషయంలో నిరూపితమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ మరియు సాధికార ఇంఛార్జి అధికారి డి.క్రిష్ణయ్య, స్టెప్ సిఈఓ సాయి గ్రేస్,రాష్ట్ర హస్త కళల ఛైర్ పర్సన్ విజయలక్ష్మి, వాల్మీకి ఎంప్లాయిస్ అధ్యక్షులు శ్రీనివాసులు, బిసి మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అవ్వారు మల్లికార్జున,పూలే విగ్రహ సాధన అధ్యక్షులు రమణయ్య,తలాడి కులము రాష్ట్ర ఉపాధ్యక్షులు సుంకర వాగేశ్వరరావు, కులము మహా జన అధ్యక్షులు సంగటి మనోహర్, సంక్షేమ జాతీయ కార్యదర్శి చంద్రమౌళి, ఉద్యాన శాఖ రాష్ట్ర ప్రభుసలహాదారారు ఎన్.ప్రసాద్ రెడ్డి,వాల్మీకి సంఘ నాయకులు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్బికేలలో ఖరీఫ్ ఈ క్రాప్ పంట తనిఖీ



**లింగాల మేజర్ న్యూస్ :** లింగాల మండలం లోని రైతు భరోసా కేంద్రాలలో జరుగుతున్న సామాజిక తనిఖీ మరియు గ్రామ సభలను మండల వ్యవసాయధికారి రమేష్ పరిశీలించారు. లింగాల , ఇప్పట్ల, దొండ్లవాగు రైతుభరోసా కేంద్రలలో ఆయా గ్రామాల సర్పంచులు, లింగాల సింగిల్ విండో ప్రెసిడెంట్,మండల వ్యవాయాధికారి ఏవో రమేష్ పరిశీలించారు.. మండల వ్యసాయాధికారి రమేష్ మాట్లాడుతూ మండలం లోని ప్రతి రైతు భరోసా కేంద్రం పరిధిలో ఈ పంట నమోదు 2023 ఖరీఫ్ కు సంబందించి పూర్తి అయినది అని, సామాజిక తనిఖీ కోసం ఈ పంట అర్హుల జాబితాను అన్ని రైతు భరోసా కేంద్రం వద్ద ప్రదర్శించామని పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు వారి వివరాలు అనగా రైతుల పేర్లు ,సర్వే నెంబర్లను,విస్తీర్ణం,పంట సాగు పద్దతి తదితర వివరాలు నమోదులో ఎక్కడైనా పొరపాటు జరిగి ఉంటే వాటిని సరి చేసుకునేందుకు ఈ నెల 29/10/2023 వరకు గడువు ఇచ్చినారు.అభ్యంతరాలను పరిష్కరించిన అనంతరం నవంబర్ 1 వ తేదీన తుది జాబితాను రైతు భరోసా కేంద్రాలలో ప్రదర్శి%శీ%చి గ్రామ సభలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. అభ్యంతరాలు ఏవైనా ఉంటే వ్రాత పూర్వకంగా ఆర్ బి కే సిబ్బందికి తెలియ చేయాలని తెలిపారు.ఖరీఫ్ 2023 ఈ పంట నమోదు గ్రామ వ్యవసాయ సహాయకులు ,గ్రామ రెవెన్యూ అధికారులు ధృవీకరణ 100 శాతం పూర్తిఅయినది.అలాగే రైతుల ఈ కేవైసీ నమోదు 98.09 శాతం పూర్తి అయ్యింది.అన్ని రకాల పంటలు సాగు విస్తీర్ణం 23785.27 ఎకరాలు పంట నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రాణి, హరిశిల్ప, మౌనిక,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రైతులకు సకాలంలో ఎరువులు అందించాలి

**లక్కిరెడ్డిపల్లి మేజర్న్యూస్:**ఈ రబీ సీజన్ కు సంబంధించిన ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులకు సకాలంలో అందించాలని వ్యవసాయ అధికారి రమేష్ బాబురావు వ్యవసాయ సిబ్బందికి సూచించారు. శనివారం మండలంలోని దప్పేపల్లి,ఎర్రగుడి, అనంతపురం రైతు భరోసా కేంద్రాలను ఆయన పరిశీలించారు.ముందుగా ఈ రబీ సీజన్ కు సంబంధించిన ఎరువులు యూరియా, డిఏపి, మిక్సర్, ఎంఓపి, సూపర్ ఎరువులు ప్రతి ఆర్బికే కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని రైతులకు తెలియజేసి ఎరువులు అందించాలన్నారు. అలాగే 2023వ సంవత్సరంలో పంట సాగుచేసే ప్రతి రైతు ఈక్రాప్ బుకింగ్ చేయించుకున్న రైతుల సామాజిక జాబితాను ఆర్ బి కే లలో బోర్డులు ఏర్పాటు చేసి రైతులకు తెలియజేయాలన్నారు. పంట సాగు చేసిన రైతుల పేర్లు జాబితాలో లేకుంటే పంట సాగు వివరాలను పరిశీలించి పేర్లు ఎక్కించాలన్నారు.పంట ఒకటి సాగు చేసి వేరే పంట నమోదు అయి ఉంటే వాటిని కూడా మార్పు చేయాలన్నారు. అభ్యంతరాలు తొందంగా మార్పులు చేర్పులు చేయలన్నారు. గ్రామస్థాయిలో ఈ క్రాప్ బుకింగ్ వివరాలు రైతులకు చదివి వినిపించాలన్నారు. ఎరువులు ప్రభుత్వం నియమించిన ధరలకే విక్రయించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ఓ చాను,బీటీఎం రమేష్ రెడ్డి, విఏఏ నాగరాజు హరిత తదితరులు పాల్గొన్నారు.



# మైనారిటీల పథకాలపై అవగాహన కల్పించాలి

### -రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్



**కలికిరి మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల కోసం ప్రత్యేకించి అమలు చేస్తున్న పథకాలపై ముస్లిం మైనారిటీలకు అవగాహన కల్పించాలని రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ అన్నారు. శనివారం ఆయన కలికిరిలోని ఉర్దూ అకాడమీ కంప్యూటర్ శిక్షణ కేంద్రం, గ్రంథాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి మైనారిటీల అభ్యున్నతికి విశేషకృషి చేస్తున్నారని, నాలుగేళ్ల పాలనలో రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక మైనారిటీ సబ్ ప్లాన్ విధానంలో డీబీటీ విధానంలో ముస్లింలకు వైసీపీ ప్రభుత్వం రూ. 12,855 కోట్ల సాయం అందించినట్లు తెలిపారు. అలాగే అమ్మ ఒడి ద్వారా 3.06 లక్షల మంది తల్లులకు ఆర్థిక భరోసా, విద్యా దీవెన పథకం ద్వారా 1.83 లక్షల మంది మైనారిటీ విద్యార్థులకు సాయం అందించడం జరిగిందన్నారు. ముస్లిం మైనారిటీల సామాజిక అభివృద్ధి ధ్యేయంగా సీఎం జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని, రాయలసీమ జిల్లాల్లోనూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలు ముస్లిం మైనారిటీలను తమ కుటుంబ సభ్యులుగా పరిగణిస్తూ సామాజికాభివృద్ధికి చేయూతను అందిస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ తో ఒప్పందాన్ని కుదుర్చుకొని నిరుద్యోగ యువతకు ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. రాష్ట్రంలోని 26 జిల్లాల్లోనూ ఉర్దూ భాషను ద్వితీయ అధికార భాషగా అమలు చేస్తున్న ఘనత కూడా వైసీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఈనెల 11న నంద్యాల జిల్లా కేంద్రంలో రాష్ట్రస్థాయిలో మైనారిటీ సంక్షేమ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. నంద్యాలలో ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగే మైనారిటీ సంక్షేమ దినోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి మైనారిటీలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఉర్దూ అకాడమీ కంప్యూటర్ శిక్షణ కేంద్రం ఇన్చార్జి నాజియా, గ్రంథాలయాధికారి జావీద్ హుస్సేన్ పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయుడును పరామర్శించిన నల్లారి కిషోర్



**పీలేరు మేజర్ న్యూస్:** అన్నమయ్యజిల్లా పీలేరు ఇటీవల విధులకు వెళుతూ ప్రమాదవశాత్తు ఆటో ఢీకొని గాయాల వడంతో చికిత్సపొంది ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకొంటున్న నోబుల్ టీచర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, ప్రధానోపాధ్యాయుడు తాటిపర్తి గంగాధర్ ను శనివారం పరామర్శించారు ఈ సందర్భంగా,తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి గంగాధర్ స్వగ్రహం కోటపల్లె లో ఆయన ఇంటికెళ్లి ఆయనను పలకరించారు.ఆయన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. కిషోర్ కుమార్ రెడ్డి రాకతో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, నల్లారి అభిమానులు పెద్దఎత్తున చేరుకొన్నారు.

## కడపలో అధునాతన పరికరాలతో దంత వైద్యశాల ప్రారంభం

### - ప్రారంభించిన మత గురువు హాజరత్ మౌలానా ముఫ్తి, సయ్యద్ ముగ్ధుమ్ మోహిద్దీన్ హాసని ఖాసిమి



**కడప మేజర్ న్యూస్:**కడప నగరంలోని ట్రంకు రోడ్డు అల్మాస్ పేటలో వద్ద ఆధునిక పరికరాలతో కూడిన మదని డెంటల్ కేర్ హాస్పిటల్ను ప్రారంభించిన మత గురువు హాజరత్ మౌలానా ముఫ్తి, సయ్యద్ ముగ్ధుమ్ మోహిద్దీన్ హాసని ఖాసిమి లు శనివారం డెంటల్ పరికరాలను ప్రారంభించారు.కడపలో ప్రారంభమైన మదని డెంటల్ హాస్పిటల్ కు వచ్చిన ప్రజలకు మంచి సేవలను అందించాలని డెంటల్ రూట్ కెనాల్ స్పెషలిస్ట్ వైద్యులు సయ్యద్ మహమ్మద్ కు వారు సూచించారు. హాస్పిటల్లో దంత పరీక్షలు అందించే వైద్యసేవలను వారు అడిగి తెలుసుకున్నారు. దంత వైద్యశాల దినదిన అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా డెంటల్ రూట్ కెనాల్ స్పెషలిస్ట్ వైద్యులు సయ్యద్ మహమ్మద్ మాట్లాడుతూ తమ డెంటల్ హాస్పిటల్ లో అత్యుత్తమ దంత చికిత్స సౌకర్యాలను అందిస్తుందనిదంత సమగ్ర నోటి సంరక్షణను అందిస్తామని ఇది రోగికి నోటి దుర్వాసన, చిగుళ్ళలో రక్తస్రావం,దంతాల సున్నితత్వం,నోటి పూతల, పంటి నొప్పి మొదలైన వాటికి చికిత్స అందిస్థామని తెలిపారు.అంతేకాకుండా దంతాలు శుభ్రపరచడం, దంతాలు తెల్లబడటం, ఆర్థోడాంటిక్ చికిత్స,దంతాల వెలికితీత,దంత ఇంప్లాంట్లు, రూట్ కెనాల్ చికిత్స మరియు మరెన్నో వంటి అధునాతన దంత సంరక్షణను రోగులకు అందించడం జరుగుతుందని,జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే చిన్నపిల్లలలో వచ్చే పంటి సమస్యలు,గమ్ ట్రీట్మెంట్ సర్జరీలు రూట్ కెనాల్ మసకబారిన పండ్లను శుభ్రం చేయుట తదితర వాటికి చికిత్స చేస్తామని వైద్యులు సయ్యద్ మహమ్మద్ తెలిపారు.ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా సర్వ శిక్ష అభియాన్ జిల్లా కో ఆర్డినేటర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. రైల్వే కోడూరు నుండి ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఐక్య వేదిక అధ్యక్షురాలు సయ్యద్ మేహతాజ్ బేగం డాక్టర్ సయ్యద్ మహమ్మద్ కు పులబొకే ఇచ్చి శాలువతో సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు మత గురువులు,పలువురు నేతలు,సంఘ సేవకులు సలవుద్దీన్,అధికారులు, శ్రేయోభిలాషులు ప్రారంభోత్సవంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.







## సీఐని సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకల చెరువు మండలం సర్కిల్ కార్యాలయంలో శనివారం సర్కిల్ ఇన్స్పెక్టర్ తమ్మిశెట్టి మధును ఎమ్మార్పీఎస్ నాయకులు పూల మాలవేసి శాలువాతో సన్మానించారు. సత్యసాయి జిల్లా అనంతపురం జిల్లాలో పనిచేస్తున్న సీఐ తమ్మిశెట్టి మధు బదిలీపై తంబళ్లపల్లి నియోజకవర్గం ములకలచెరువు సర్కిల్ కార్యాలయానికి వచ్చారు. దీంతో తంబళ్లపల్లి నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు, ఎం ఎస్ పి నియోజకవర్గ కో ఇన్చార్జి తిరుపాల్ మాదిగలు సిఐని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో తంబళ్లపల్లి నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు రిటైర్డ్ టీచర్ ఆదినారాయణ, ఎం ఈ ఎఫ్ నాయకులు నరసింహులు, ఎమ్మార్పీఎస్ పిటిఎం నాయకులు చంద్ర, ములకలచెరువు మండల అధ్యక్షులు శ్రీరాములు, తోపు పారేసు, తోపు రమణప్ప తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిలో పలువురి చేరిక

**బద్వేల్ రూరల్ మేజర్ న్యూస్ :** శనివారం అట్లూరు మండలంలో వరదరాజుపల్లి గ్రామంలో రొండ చంద్రశేఖర్ రెడ్డి మరియు రాజువోలు నరసింహారెడ్డి ,మచునురు రామిరెడ్డి,నాగిరెడ్డి మల్రెడ్డి వారి ఆధ్వర్యంలో 50 కుటుంబాలు వై.యస్.అర్ పార్టీ నుండి తెలుగదేశం పార్టీలోకి బద్వేల్ యువ నాయకులు రితేష్ రెడ్డిగారి సమక్షంలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ సూర్యనారాయణ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి, నందగోపాల్ రెడ్డి,పుల్లారెడ్డి ,సుబ్బారెడ్డి , జయకృష్ణ రెడ్డి,అల్లం వెంకటసుబ్బయ్య, అమరనాథ్ రెడ్డి, రమణరెడ్డి అట్లూరు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండలాభివృద్ధికి సమన్వయంతో పని చేయాలి

## సర్వ సభ్య సమావేశంలోఎమ్మెల్యే పి. రవీంద్రనాథ్ రెడ్డి




**చెన్నూరు మేజర్‌న్యూస్:** మండల సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతినిధులు,అధికారులు కలిసి సమన్వయంతో పని చేయాలని కమలాపురం శాసన సభ్యులు పి.రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు.శనివారం మండల పరిషత్ సభ భవనంలో ఎంపీపీ చీర్ల సురేష్ బాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల సర్వ సభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ మండలంలోని ప్రతి గ్రామాన్నీ క్షుణ్ణంగా పరిశీలించి అక్కడున్న ప్రజలకు ఏ సమస్యలు ఉన్నాయో వాటిని గుర్తించి సకాలంలో పూర్తి చేసినప్పుడు అభివృద్ధి సాధ్యపడుతుందని ఆయన అన్నారు.అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందన్నారు.ఇంకా ఏమైనా పెద్ద సమస్యలైతే తమ దృష్టికి తీసుకువస్తే జిల్లా స్థాయి అధికారులకు లేదా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఆ పనులన్నీటీని కూడా పరిష్కరించే విధంగా చూడడం జరుగుతుంద న్నారు.జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని గృహ నిర్మాణ శాఖ డిఈకి సూచించారు.అలాగే చెన్నూరు జాతీయ రహదారికి ఇరువైపులా ఇళ్లు కోల్పోయిన వారికి బాధితులకు ఇంటి స్థలం ఇవ్వాలని తహసీల్దార్ అలీ ఖాన్ కు సూచించారు.తహసీల్దార్ అందరికి స్థలాలు కేటాయించమని త్వరలో పంపిణీ చేస్తామని సభకు తెలిపారు.అదేవిధంగా చెన్నూరులోని రహదారి ఇరువైపులా రోడ్డు విస్తరణకు సర్వే చేయాలని సూచించారు. డ్వాక్రా మహిళలకు లోన్లు ఇప్పించాలని అంతేకాకుండా ఎవరికైనా అభయహస్తం పింఛను రాని వారికి వచ్చేలా చేయాలని సూచించారు. సీఎం జగన్మోహన్ రెడ్డి సంక్షేమంతో పాటు విద్యా వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారని సీఎం జగన్ పాలన దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విదంగా సంక్షేమం ప్రజలకు అందిస్తున్నార న్నారు.అందరికి సంపూర్ణ ఆరోగ్యం అందించాలనే సంకల్పంతో జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా రాష్ట్రంలో 15000 వైద్య శిబిరాలు ఏర్పాటు చేసిన ఘనత ఒక్క వైసీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. మండల వ్యాప్తంగా జగన్నన ఆరోగ్య సురక్ష శిబిరాలనువిజయవంతంచేసినప్రతి అధికారికి, ప్రజా ప్రతి నిధులకు కృతజ్ఞతలు తెలిపారు. అనం తరం ఆయాశాఖలఅధికారులుమండలంలోవారు సాధించిన ప్రగతిని సభకు చదివి వినిపిం చారు.ఈ కార్యక్రమంలోఎంపిడిఓ సుబ్రహ్మణ్యం శర్మ,తహసీల్దార్ అలీఖాన్, మండల ఉపాధ్యక్షులు చిన్నా, సొసైటీప్రెసిడెంట్అల్లిశ్రీరాం మూర్తి, ఈఓపిఆర్డీ సురేష్‌బాబు,పరిపాలన అధికారి శకుం తల,అధికారులు పిఆర్ ఏఈ మురళి, ఏపియం గంగాధర్, డాక్టర్‌చెన్నారెడ్డి,విద్యుత్‌ఏఈరామలింగారెడ్డి, ఎంఈఓగంగిరెడ్డి,ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వినోద్, ఏఓ శ్రీదేవి,ఏపీఓశైలజ,పలుశాఖల అధికా రులు, ఎంపిటిసిలు,అన్నిపంచాయతీలసర్పంచులు,సచి వాలయకార్యదర్శులు,రెవెన్యూసిబ్బంది పాల్గొన్నారు.



# కోకో లో సత్తా చాటిన బీరం విద్యార్థులు



**చెన్నూరు మేజర్‌న్యూస్:** సిబిఎస్ఇ సౌత్ జోన్ క్లస్టర్స్ అండర్-19 విభాగంలో కో కో ఆటలో బీరం శ్రీధర్ రెడ్డి విద్యార్థులు సత్తా చాటారు.తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ లోని సాయి ప్రకాష్ విద్యానికేతన్ స్కూల్ లో నిర్వహించిన కో కో పోటీల్లో బీరం శ్రీధర్ రెడ్డి విద్యాసంస్థల విద్యార్థులు జాతీయ స్థాయి సౌత్ జోన్ క్లస్టర్స్ లో గెలిచి మూడవ స్థానాన్ని దక్కించుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల అధినేత బీరం సుబ్బారెడ్డి,చైర్పర్సన్ సరస్వతమ్మ లు మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు కోకో పోటీల్లో గెలిచి బీరం విద్యాసంస్థల కీర్తి పతాకాన్ని రాష్ట్ర స్థాయిలో ఎగురవేశారని తెలిపారు.వరుసగా తమ విద్యార్థులు సాధిస్తున్న విజయాల పట్ల వారు సంతోషాన్ని వ్యక్తపరిచారు. అనంతరం బీరం విద్యాసంస్థల డైరెక్టర్ బీరం స్వాతి,శ్రీకాంత్ లు మాట్లాడుతూ విద్యార్థులు ఏ ఆటలో గెలుపు సాధించాలన్న ప్రత్యేక శిక్షణ అవసరమన్నారు అటువంటి శిక్షణ తమ పాఠశాలలోని వ్యాయామ ఉపాధ్యాయులు పిల్లలకు మెలకువలతో కూడిన శిక్షణ ఇస్తారని కొనియాడారు. గెలిచిన విద్యార్థులను శిక్షణ ఇచ్చిన పిఈటిలను వారు మెచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్వేతా,కళాశాల ప్రిన్సిపల్ హేమ్ చందర్ పియిటిలు పాల్గొన్నారు.

# చంద్రబాబుపై ఆధారాలు లేని అక్రమ కేసు

## - వ్యవస్థలను మేనేజ్ చేస్తూ, బెయిల్ రాకుండా కుట్రలు - రాబోయే రోజుల్లో వైకాపా తగిన మూల్యం చెల్లించక తప్పదు


సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి సీనియర్ నాయకులు

**వేంపల్లె మేజర్‌న్యూస్:** మాజీ సిఎం, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుపై ఆధారాలు లేని అక్రమ కేసు పెట్టి నేటికి 50 రోజులు గడుస్తున్నప్పటికీ న్యాయం అందని దుస్థితి ఏర్పడిందని టిడిపి సీనియర్ నాయకులు మహ మ్మద్ షబ్బీర్, బాలస్వామిరెడ్డి లు బాధపడ్డారు. శనివారం విలేకరులతో వారు మాట్లాడుతూ చంద్రబాబుపై వైకాపా ప్రభుత్వం అక్రమ కేసు పెట్టి, వ్యవస్థలను మేనేజ్ చేస్తూ ఆయనకు బెయిల్ రాకుండా కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. అలాగే జైలులో ఉన్న చంద్రబాబు అనారోగ్యానికి గురైతే ప్రత్యేక వ్యైద్య పరీక్షలు నిర్వహించి, మధ్యంతర బెయిల్ కోరినప్పటికి విచారణ తీర్పును రిజర్వ్ లో పెట్టడం శోచనీయమన్నారు. వైకాపా ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఇలాంటి కుట్రపూరిత, రాజకీయ, దుర్మార్గపు వైకాపా ప్రభుత్వం దేశంలో ఎక్కడా ఉండదన్నారు. అలాగే చంద్రబాబు అక్రమ అరెస్టుపై మానసిక క్షోభకు గురై చాలా మంది గుండెపోటుతో మరణించారని, వారి కుటుం బాలను పరామర్శించేందుకు నారా భువనేశ్వరి బస్సు యాత్ర ప్రారంభిస్తే, వైకాపామంత్రులు, ఎమ్మెల్యేలు అవహేళనగా మాట్లాడటంసిగ్గుచేటన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలే బుద్ధిచెబుతారనివారువైకాపా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈకార్యక్రమంలోచంద్రమౌళి, నాగభూషణం,సుబ్బారెడ్డి, నారాయణరెడ్డి, రామసుబ్బారెడ్డి, ఇలియాస్ తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# బూతు లెవెల్ అధికారులకు ట్రైనింగ్


బూత్ లెవెల్ అధికారులకు ట్రైనింగ్ ఇస్తున్న ఆర్డీవో శ్రీనివాసులు

**జమ్మలమడుగు మేజర్ న్యూస్** : నియోజవర్గంలోని బూతు లెవెల్ అధికారులు మరియు సూపర్వైజర్స్ కు ట్రైనింగ్ క్లాసు నిర్వహించారు శనివారం ఉదయం 11గంటలకు131-జమ్మలమడుగుఅసెంబ్లీనియోజకవర్గం నకు సంబందించిన బూత్ లెవెల్ అధికారులు మరియు సూపర్వేజర్స్ కు ట్రైనింగ్ క్లాస్ ఆర్డిఓ సభాభవనం నందు నిర్వహించడం జరిగింది.క్రొత్త ఓటర్ లిస్ట్ పబ్లిష్ చేయడంజరిగింది.ఈ ఓటర్ లిస్ట్ నందు ఏమైనా తప్పులు జరిగింటే డిశంబర్ 9వ తేదీ లోపల మార్పులు, చేర్పులు చేసుకొనవచ్చును అని, ఆలాగే ఫారం -6 (చేర్పులు )నామీనేషన్ వేసే 15 రోజుల ముందు వరకు నమోదు చేయుటకు అవకాశం కలదు అని నవంబర్ 4,5 వ తేదీన స్పెషల్ క్యాంపెయిన్ ఉంటుందిఅనిపేర్కొన్నారు.ఈట్రైనింగ్‌క్లాస్‌నందునియోజకవర్గం లోని తహసీల్దార్‌లు,డిప్యూటీతహసీల్దార్‌షఫీసీనియర్ అసిస్టెంట్ మస్తాన్ వల్లి పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** పోరుమామిళ్ల మండలానికి చెందిన నలుగురికి ఏడు లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి అందజేశారు పోరుమామిళ్ల పట్టణానికి చెందిన రహమత్ బి కు రెండు లక్షలు, రజియాకు రెండు లక్షలు, అల్లా బాయి గారి షఫీ కు రెండు లక్షలు, మరియు డీకే సుబ్బారావు లక్ష రూపాయల చెక్కులను ఎమ్మెల్సీ అందజేశారు. బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఎమ్మెల్సీ గోవిందరెడ్డికి బద్వేల్ శాసన సభ్యురాలు డాక్టర్ సుధ కు వారు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సీఎం భాష ఎంపీటీసీ ఇసా క్ రాళ్లపల్లె నరసింహులు హబీబ్ భాషా భూతప్ప సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

# సింగిరివారిపల్లి గ్రామస్తులు ధ్వజారెడ్డికి ఘనంగా సన్మానం

**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్** : రైల్వే కోడూరు మండలంలోని సింగిరి వారిపల్లి గ్రామ సమస్యలను గ్రామస్తులు శనివారం రైల్వే కోడూరు ఉప మండలాధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజారెడ్డిని ఎం పి పి కార్యాలయంలో శాలువా కప్పి, ఘనంగా పూలమాలతో సన్మానించారు.ఈ సందర్భంగా ధ్వజా రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని గ్రామస్తులకు హామీలు ఇచ్చారు. గ్రామంలోని ప్రధాన సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు వెంటనే నిధులను కేటాయించి, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ఏర్పాటు చేస్తామని గ్రామస్తులు కు హామీ ఇచ్చారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం ప్రతి పల్లెను అబివృద్ధిలోకి తెచ్చి, కోడూరు మండలాన్ని, అబివృద్ధికి దోహద పడేలా కృషి చేస్తామని, ఎం పి, ఎం యల్ ఎ సహాకారంతో మండలాన్ని సుందరంగా తీర్చిదిద్దుతాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజలకు వరం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** పోరుమామిళ్ల మండలం దమ్మనపల్లి గ్రామ సచివాలయ పరిధిలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి పి ఆర్ అండ్ ఆర్ డి సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి మండల స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఎంపీడీవో పద్మనాభరావు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు ఈ సందర్భంగా నాగార్జున్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్రం ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్‌గా ఉండాలని సామాన్యులకు కూడా వైద్యం అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమం పేద ప్రజలకు వరం లాంటిది అన్నారు ఈ కార్యక్రమంలో స్పెషలిస్ట్ డాక్టర్లు మరియు వైద్య సిబ్బంది క్యాంపు దగ్గరనేవారికిఉన్నటువంటి జబ్బులను గుర్తించి ఉచిత వైద్యం మందులు అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు అలాగే ఆపరేషన్ చేయాలనుకున్న వారికిఉచితంగాఆపరేషన్లు చేయడం జరుగుతుందనిజగనన్నముఖ్యమంత్రిఅయిన తర్వాత రాష్ట్రంలోఅన్నిరంగాల్లోనూ ముందుకు వెళుతుందన్నారు అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేనివిధంగాఒకఆంధ్రప్రదేశ్ లోనే అమ లవుతున్నాయని సచివాలయ వ్యవస్థ వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజలకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు ప్రజలు జగనన్న ఆశీర్వదించి 2024 లో మరల ముఖ్యమంత్రిని చేయాలన్నారు



# పశువుల పట్ల రైతులు జాగ్రత్త వహించాలి


పశువులను పరీక్షిస్తున్న డాక్టర్ రవీంద్రారెడ్డి

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** పాడి రైతులు పశువుల పట్ల జాగ్రత్తలు వహించాలని కాన గూడూరు పశు వైద్యాధికారి ఎస్. రవీంద్రారెడ్డి పేర్కొన్నారు. శని వారం మండల పరిధిలోని జిల్లెల్ల పంచాయతీలోని పెద్ద బాకరపేటలో రిలయన్స్ ఫౌండేషన్ పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి రవీంద్ర రెడ్డి పాల్గొని పశువులకు ఉచిత వైద్య మును అందించినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ పశు రైతు లు వైద్యుల సూచన మేరకు మినరల్ మిక్షర్ ఇచ్చినట్లు అయితే పశువులు సకాలంలో ఎదకువచ్చికట్టునిలుస్తుంది. రైతులు ఎద లక్షణాలు గమనిస్తూ లక్షణాలు కనబడగానే రైతులు ఎద సూదులు పశువులు ఆసుపత్రిలలో వేయించు కోవాలనితెలిపారు. రైతులు పశువులతో పాటు పశువైద్యశాలనుసంప్రదించాలనిరైతులకు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో 35 పశువులు,185 జీవాలకువైద్యముఅందించినట్లు తెలిపారు. రిల యన్స్ ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ ఎం ప్రకాష్ మాట్లాడుతూరైతులువాతావరణ, వర్షము సమా చారమువ్యవసాయపశుపోషణ సమాచారం కోసం ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ 1800 419 8800 ను సంప్రదించి సలహాలు మరియు సూచనలను పొందవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సహాయకులు రవీంద్ర , రాకేష్ ,రాజన్న రిలయన్స్ జిల్లా ప్రతినిధి అమీర్ జిల్లెల్ల సర్పంచ్ పెద్ద మౌలాలీ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# వాల్మీకి మహర్షివిగ్రహానికి పూలమాల వేసి జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి

**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్** : రాజంపేట పట్టణం పాత బస్టాండులో వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాల వేసిజయంతి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ,రాజంపేట మున్సిపల్ చైర్మన్ పోల శ్రీనివాసులు రెడ్డి రాజంపేట జడ్పి టిసిదాసరిపెంచలయ్య , నందలూరు సౌమ్యనాథా దేవాలయం మాజీ చైర్మన్ అరేగెల సౌమిత్రి , డీసీఎంఎస్ చైర్మన్ దండు గోపి , పాపినేని విశ్వనాథరెడ్డి ఈశ్వరయ్య,రోళ్ళమడుగుసుబ్బరాజు,బిల్లానరేష్,శ్రీకృష్ణలాడ్జి ఓనర్ శ్రీనివా సులయాదవ్‌రామనగర్‌కృష్ణయాదవ్,సానిపాయరమణరాజంపేట కౌన్సిలర్లు, బీసీ నాయకులు, రాజంపేట మండలం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# చంద్రబాబుకు బెయిల్ రాలేదని టీవీ చూస్తూ అభిమాని హఠాత్ మరణం



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** కడప జిల్లా బద్వేల్ తాలూకా పోరు మామిళ్ల మండలం పోరుమామిళ్ల పట్టణానికిచెందినదేవ పూజ గురుబ్ర హ్మం వయస్సు 36సం: లు లారీ డ్రైవర్‌గాపనిచేస్తూఉండే వాడు. ఇతను చం ద్రబాబు అరెస్ట్ జరిగినప్పటి నుండి బెయిల్ ఎప్పుడు వస్తుందా అని మన స్థాపం చెందు తూ టీవీ చూస్తూహఠా త్తుగా మర ణించాడు. ఇతను టిడిపి కార్యకర్తగా పార్టీలోచురుగ్గా పని చేస్తూ ఉన్నాడు. చంద్రబాబుఅంటేఇతనికి వీరాభి మా నంఇతనికి భార్య కుమార్తె 14సంవ త్స రాలుకు మారుడు 9సంవత్సరాలు ఉన్నారు.

# తండ్రి జ్ఞాపకార్థంగా పేదలకు అన్నదానం

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణానికి చెందిన నూకా శివారెడ్డినాల్గవ వర్ధంతి సందర్భంగా, ఆయన తనయుడు నూకా మహేశ్వరెడ్డి ఎంపిటిసి ఆధ్వర్యంలో తండ్రి శివారెడ్డి జ్ఞాపకార్థంగా నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించుచున్నట్లు మహేశ్వర్ రెడ్డి తెలిపారు ముఖ్యంగా ప్రతి ఏటాతండ్రిజ్ఞాపకార్థంగాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీకి చెందిన ప్రముఖులు కొప్పల శంకరయ్య వైఎస్ కరిముల్లా కవులూరు సుబ్రహ్మణ్య రెడ్డి గంగయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్యశ్రీ ద్వారా ఐదు లక్షల వరకు ఉచిత వైద్య చికిత్సలు

**నందలూరు మేజర్ న్యూస్:** డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా సంవత్సరానికి ఐదు లక్షల వరకు ఉచిత ఆరోగ్య చికిత్సలు చెయించుకోవచ్చునని వైయస్సార్సీపి జిల్లా రైతు విభాగ ప్రధాన కార్యదర్శి గీతాల నరసింహారెడ్డి అన్నారు. శనివారం మం డలంలోని నల తిమ్మాయ పల్లె గ్రామపంచా యతీ కార్యాలయంలో సర్పంచ్‌గీతాలశిరీషఆధ్వర్యంలో లబ్ధిదారు లకు ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమా వేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన గీతల నరసింహ రెడ్డి మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన , రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ ఆరోగ్య సంరక్షణ పథకం ద్వారా కార్డులుపంపిణీ చేయడం జరిగిందని అన్నారు. అనారోగ్యానికి గురైన వారు ఈ ఆరోగ్యశ్రీ కార్డులు ఎలా వినియోగించుకోవాలి, ఆరోగ్యశ్రీ యాప్ పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని తదితర అంశాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్య పై ప్రత్యేక దృష్టి సారించిన మన ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలను అనేకం ప్రవే శపెట్టి ప్రజలకు అందుబాటులో తేవడం జరిగిందని అన్నారు. ఆరోగ్యశ్రీపై అవగా హన కలిగి ఉన్నప్పుడే ప్రతి ఒక్కరూ విని యోగించుకునేందుకు వీలవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భ్రమరాంబికా,ఎంపీటీసీసభ్యులు రామ చంద్రయ్య, సచివాలయసిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, వాలం టరీలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.


ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేస్తున్న గీతాల నరసింహారెడ్డి

# లాజిస్టిక్ డోర్ డెలివరీ పక్షోత్సావాలను విజయవంతం చేయండి

ఏపి.ఎస్.ఆర్.టి. ఇంచార్జ్ డి.ఎం.గోవర్ధనరెడ్డి



**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ :** పులివెందుల డిపోఉద్యోగులనువుద్దేశించి శనివారం గేట్ శనివారం మీటింగునిర్వహించారు. ఈ సంద ర్భంగా డిపో మేనేజర్గో వర్ధనరెడ్డి మాట్లాడుతూ ప్రయాణరంగంలో ప్రయాణీకులకు మెరుగు ఐన సేవలంధిస్తూముందుకుసాగుతున్నవిధంగా రవాణా రంగంలో కూడా ప్రయాణీకులకు, రైతు లకు,ఉద్యోగులకు,వ్యాపారస్తులకు డోర్.డెలివరి సదుపాయం గురించితెలపాలన్నారు. ప్రయాణీకులే దేవుళ్లు అని ప్రయా ణీకులు కోరిన చోటబస్సును ఆపడం,ఎక్కించు కోవడం చేయాల న్నారు ప్ర యాన కూడళ్ళవద్ద రెండునిమిషాలుఆపుకొని. ఊరి పేర్లు చెప్పు తూ బిగ్గరగా అరచి బస్సులో యెక్కించు కోవాలన్నారు. ముక్యంగా. ప్రమాదాలను నివరిం చాలని కండక్టర్.సోదర సోదరీమణులు ఫుట్ బోర్డుమీద నిలబడి ప్రయా ణీకుల్ను గమనిస్తూ ఉం డాల న్నారు. ప్రతివుద్యోగి మూడు లేక నాలుగు తెలిసిన వారితో డోర్ డెలివరై పార్సిల్లను చేపించాల న్నారు. డోర్.డెలివరీ.పక్షోత్సా వాల నూనెల రోజుల పాటుప్రజలలోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్ర మంలో సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కుళ్ళాయప్ప. టీ.ఐ. ఏసోపు. డి.ఆర్.ఎం రెడ్డి.జి.ఏ. ఎన్.చారి, డ్రైవర్, కండక్టర్, ఉద్యోగ,సోదరులు పాల్గొన్నారు

# గణపతి బలిపీఠం ప్రతిష్ట మహొూత్సవానికి హాజరైన కొరముట్ల



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో ఓబులవారిపల్లి మండలం లో సిరిగిరాచపల్లి గ్రామస్తుల ఆహ్వానం మేరకు శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం గణపతి బలిపీఠం ప్రతిష్ట మహొూత్సవానికి ప్రభుత్వ విప్ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు,ఉప సర్పంచ్ కేశవ, చంద్రరాజు,రవిరాజు,సుధాకర్ రాజు,మల్లికార్జున, వైసీపీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన



**సిద్దవటం మేజర్ న్యూస్ :** మండలంలోని భాకరాపేట గ్రామ సమీపంలో ఉన్న ఏపీఎస్పీ 11వ బెటాలియన్ పోలీసుల అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించినట్లు అడిషనల్ కమాండెంటు కె. ప్రభుకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమాండెంటు శ్రీనివాసరావు ఆదేశాల మేరకు బెటాలియన్ లోని కళ్యాణ మండపంలో కడప హెూలిస్టిక్ వారి సహకారంతో ఈ ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించామన్నారు. బెటాలియన్లోని ఆఫీసర్స్, బెటాలియన్ పోలీసులు, వారి కుటుంబ సభ్యులు, చుట్టు పక్కల ఉన్న గ్రామాల ప్రజలు, చిన్న పిల్లలకు 106 మంది ఉచిత వైద్య శిభిరానికి రావడంతో వారికి వైద్యులు డాక్టర్ చరిత దంత వైద్యులు డాక్టర్ పవన్, కార్డియాలజిస్టులు డాక్టర్ శ్రావన్ కుమార్ ఎండి డాక్టర్ నవీన్‌అహ్మద్ ఎండి. జనరల్ మెడిషన్ డాక్టర్ బద్రి మల్లికార్జునప్రసాద్, గైనకాలజిస్టు డాక్టర్ సందా సౌజన్య, వైద్య పరీక్షలు నిర్వహించిఉచితంగా మందులను అందజేశారు. అంతేగాకుండా కడప రిమ్స్ ఆసుపత్రివారిఆధ్వర్యంలోనిర్వహించినరక్తదానశిభిరంలో39 మంది బెటాలి యన్ పోలీసు సిబ్బంది రక్త దానం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంటు కమాండెంట్లు వి. కేశవరెడ్డి, వి. జయప్రసాద్, వెంకట్ రెడ్డి, ఆర్ఎస్ఐలు, ఏఆర్ఎస్ఎస్ఐలు,పోలీసుసిబ్బంది, యూనిట్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి సంఘటనపై సమాచారము ఇవ్వాలి

అర్బన్ సిఐ రాజు

**పులివెందుల క్రైమ్ మేజర్‌న్యూస్:** జిల్లా యస్.పి శ్రీ సిద్ధార్థ కౌశల్ ఆదేశాలపై వీక్లీ రివ్యూ మీటింగ్ లో మహిళాసంరక్షణ కార్యదర్శులకు అర్బన్ సి.ఐరాజు సూచనలు సలహాలు అందించారు. ఈసంధర్భముగా సి.ఐ మాట్లాడుతూ మహిళా సంరక్షణ కార్యదర్శులు వారి పరిధిలో ఏ చిన్న సంఘటన జరిగినా వెంటనే సమాచారం ఇవ్వాలని, చిన్న విషయమే కదా అని తేలికగా తీసుకోవద్దని, సమాచారము వెంటనే తెలుపడంవల్ల నేరము జరగగకుండా అరికట్టవచ్చుని, ఒకవేళ అప్పటికే నేరము జరిగివుంటే నేరము యొక్క తీవ్రతను తగ్గించడంతో పాటుగా, దాని ఫలితంగా మరియొక నేరము పునరావృతం కాకుండా చూడవచ్చుని, ఈమధ్యన జిల్లాలో సమాచార లోపము వల్ల జరిగిన సంఘటనలను వారికి గుర్తుచేశారు. కావున ప్రతి మహిళా పోలీసు వారి పరిధిలో ఏ చిన్న సంఘటన జరిగినా తమ దృష్టికి తీసుకువస్తే నేరము జరగకుండానే అరికట్టవచ్చుని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పార్టీలకతీతంగా మహర్షి వాల్మీకి జయంతి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లె నియోజకవర్గం పరిధిలోని వాల్మీకిబోయ కులస్తులు పార్టీలకు అతీతంగా వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాలను వాల్మీకీ రిజర్వేషన్ సాధన సమితి (వీఆర్ఎస్ఎస్) అధ్యక్షులుపొదలనరసింహులుఆధ్వర్యంలో ఘనంగానిర్వహించారు. శనివారంపట్టణంలోని చిత్తూరు బస్టాండ్ వాల్మీకి సర్కిల్‌లో వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పొదల నరసింహులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వాల్మీకిబోయలు దళితులుగా,గిరిజన జాతులుగా నేటికీ కొనసాగుతున్నప్పటికీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అందుకు భిన్నంగా స్వార్థ రాజకీయ పార్టీలు తమ ఆధిపత్యం కోసం రెండు వర్గాలుగా విభజించి నేటికీ పాలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు దశాబ్దాల పాటు వాల్మీకి బోయల హక్కుల సాధనకై గిరిజన జాతిగా ప్రకటించాలని చేస్తున్న పోరాటాల ఫలితంగామహర్షివాల్మీకి జయంతిని అధికారికంగా నిర్వహించాలని,గత ప్రభుత్వం ప్రకటించి అమలుచేయడంతో నేటికీ కొనసాగుతోందన్నారు. వాల్మీకిజయంతి రోజున సెలవుదినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షురాలు మాలతి మాట్లాడుతూ రాష్ట్రంలో వాల్మీకిబోయలను గిరిజనులుగా గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన కేబినెట్,అసెంబ్లీ తీర్మానాలపై కేంద్రంపై ఒత్తిడి చేసి రానున్న ఎన్నికలలోపు గిరిజనులుగా గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బొగ్గిటి క్రిష్ణమూర్తి, మారా కృష్ణ మూర్తి, ఉడుము శంకర, సరోజమ్మ, గౌరమ్మ,కమలమ్మ, గాయిత్రి, శ్రీనివాసులు, కమలా కర్,గిరిధర్,కాటినేని సూరి, శ్రీరాములు, మల్లికార్జున, ఈశ్వర్, రామకృష్ణ,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

**ములకలచెరువు, మేజర్‌న్యూస్:** ములకలచెరువు మండలంలోని కోనేటి వారి పల్లి పంచాయతీ తలారివారిపల్లి శనివారం శ్రీ భగవాన్ వాల్మీకి మహర్షిఆలయంలో జయంతి వేడుకలలో భాగంగా జెపి నగర్ కేసీ నగర్ వాల్మీకి బంధువులు గ్రామ పెద్దలుజయంతివేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరంఅన్నదానకార్యక్రమము చెక్కల భజనలు కోలాటాలురాత్రిఅంగరంగవైభవంగా నిర్వహించారు. రామాయణంసృష్టికర్తవాల్మీకిమహర్షి జయంతివేడుకలనుశనివారం ఘనంగా నిర్వహించారు. వాల్మీకినాయకులుమాట్లాడుతూవాల్మీకుల సంక్షేమానికికేంద్ర,రాష్ట్రప్రభుత్వాలుకృషి చేయాలన్నారు.



# పారిశ్రామికరంగాన్ని అభివృద్ధిపథంలో పరుగులు తీయించింది చంద్రబాబే

**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** రాష్ట్రాభివృద్ధిలో అత్యంత కీలకమైన పారిశ్రామికరంగాన్ని తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుజెట్‌స్పీడ్ లో పరిగెత్తించడానికి ఆటోమొబైల్ రంగాలైన ఇసుజు, కియామోటార్స్, అపోలోటైర్స్, హీరోగ్రూప్ అలాగే మొబైల్ ఫోన్ తయారీ రంగాలైన ఫాక్స్ కాన్, డిక్సన్, సెల్ కాన్, రిలయన్స్ లే కాకుండా సింగపూర్ స్టార్టప్ ప్రాజెక్ట్, ఏపిపి పేపర్ ప్రాజెక్ట్, లులు, బిఆర్ శెట్టి సంస్థలు లాంటి వివిధ రకాల పరిశ్రమలు మన ఆంధ్రప్రదేశ్ కు తీసుకుని వచ్చి మన రాష్ట్రయువతకు పెద్దఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి, కోట్లాది రూపాయిల విదేశీ పెట్టుబడులను ఆకర్షించి, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికవృద్ధి రేటును 10.24 శాతం పెంచి, భారత దేశంలోనే అగ్రగామిగా ఆంధ్రప్రదేశ్ ను 3 వ స్థానంలో నిలిపిన నారా చంద్రబాబు నాయుడుని అక్రమకేసులుపెట్టి అరెస్ట్ చేయించిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డికుటిలరాజకీయానికి నిరసనగాపట్టణనందమూరి యువసేవాసమితి ఆధ్వర్యంలో చేపట్టిన వరుస నిరసనదీక్షలలో భాగంగా 49 వ రోజు స్థానిక మైదుకూరు రోడ్ నందలి ఏపిఐఐసి ఇండస్ట్రియల్ పార్క్ నందు చంద్రబాబునాయుడుసంపూర్ణఆరోగ్యంతో నిర్దోషిగా బయటకు రావాలని బాబు తోనే మేము అంటూ ప్ల కార్డులు(ప్రకటనా పత్రాలు) పట్టుకుని ఆయనకు సంఘీభావం తెలిపిన యీ తెలుగుదేశం పార్టీ కడప పార్లమెంటరీ మైనారిటి సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి టప్పా మహబూబ్ బాష, పట్టణ సిబిఎన్ ఆర్మీ ఇన్చార్జ్‌సిజె.వెంకట సుబ్బయ్య, కడప పార్లమెంటరీ తెలుగుదేశంపార్టీ కార్యదర్శిసి.సిద్ధయ్య,కడప పార్లమెంటరీ తెలుగు యువతకార్య నిర్వాహక కార్యదర్శికూనపురి రాము నాయుడు, కడపపార్ల మెంటరీబిసిసెల్‌కార్య నిర్వా హకకార్యదర్శిపి.ఎస్.ఎస్. సుబ్బరాజు,నందమూరియువసేవాసమితి అధ్యక్షుడుగోమేధికమ్‌సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక సాధికారత బస్సు యాత్ర కాదు అది శవయాత్ర

### బిజెపి ఎస్సీ మోర్చా నాయకులు మేకల ఆంజనేయులు



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** సామాజిక సాధికారత బస్సుయాత్ర కాదు అది శవయాత్ర ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మరియు మైనారిటీ కులాల వారి ఆర్థిక పరిస్థితి అగమ్యగోచరంగా ఉంటే జగన్మోహన్ రెడ్డి మాత్రం ఎస్సీ ఎస్టీ బీసీ మరియు మైనార్టీ వారికి ఏదో చేసినట్టు ఎంతో సాధించినట్టు సామాజిక సాధికారత బస్సుయాత్ర పేరుతో ప్రజాధనాన్ని వృధా చేయడం విడ్డూరంగా ఉందని బిజెపి ఎస్సీ మోర్చా నాయకులు మేకల ఆంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం జమ్మలమడుగు పట్టణం ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో మేకల ఆంజనేయులు మాట్లాడుతూ అన్ని కులాల వారికి కార్పొరేషన్ పెట్టి ఒక దమ్మిడి రూపాయి కూడా కేటాయించని చేతకాని ప్రభుత్వం ఈ వైఎస్‌ఆర్సిపి ప్రభుత్వమని యస్సి, ఎస్టీ వర్గాల వారి అభివృద్ధికి మాత్రమే కేటాయించవలసిన సబ్ నిధులు ఇతర పథకాలకు మళ్లించిన దుర్మార్గుడు ఈ జగన్మోహన్ రెడ్డనీఏమిఅభివృద్ధి చేశారని సామాజిక సాధికారత బస్సుయాత్ర చేస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. సామాజిక సాధికారత బస్సు యాత్ర కాదు శవ యాత్ర చేస్తే బాగుంటుందనీ కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఎన్.ఎస్.ఎఫ్.డి.సి, ఎన్.ఎస్.యఫ్.కే.డి.సి, ఎన్.ఎస్.టి.ఎఫ్.డి.సి ట్రైకర్ లాంటి కేంద్ర ప్రభుత్వంపథకాలద్వారారాష్ట్ర ప్రభుత్వానికి నిధులు ఇస్తుంటే వాటిని కూడా ఇతర పథకాలకు మళ్ళించిన ఘనత ఈ ముఖ్యమంత్రికె దక్కుతుందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల వారు చైతన్యవంతులయ్యారని కచ్చితంగా 2024 ఎన్నికల్లో ఈ వైఎస్‌ఆర్సిపినీ ఇంటికి సాగనంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తులసి, షరీఫ్, రఫీ, రాజమోహన్, ముని తదితరులు పాల్గొన్నారు

# నిజం గెలవాలి యాత్రకు తమమద్దతు తెలియచేసిన యన్‌ఆర్ఐ టిడిపి జనసేన, కువైట్ నాయకులు

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ నిర్బంధం కు నిరసనగా, ప్రజలకు ఈ వైసీపీ ప్రభుత్వం చేసిన,చేస్తున్న కక్ష సాధింపు రాజకీయాలు ను ప్రజలకు వివరించాలని,ఈ ప్రభుత్వం చేస్తున్న స్కిల్,ఫైబర్ ,ఇన్నర్ రింగ్ రోడ్డు లో వాస్తవాలు ను ప్రజలకు వివరిస్తూ నిజం గెలవాలి అని యాత్రను చెబట్టిన శ్రీమతి నారా భువనేశ్వరికి మద్దతుగా యన్ ఆర్ టి డీ పి కువైట్ జనసేన నాయకులు తో కలిసి తమ సంఘీభావాన్ని ప్రకటించారు. అలాగే బాబు అక్రమ నిర్బంధాన్ని తట్టుకోలేక తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల ,కార్యకర్తల అగిన గుండెల కుటుంబాలను పరామర్శించి వారికి మేమున్నాం అని భరోసా కల్పిస్తూవారికిఆర్థికసహాయంచేస్తూ వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని నింపుతూ దిగ్విజయంగా సాగుతున్న నిజం గెలవాలి యాత్ర కు తమమద్దతు తెలియచేసినతెలుగుదేశం, జనసేన కార్యకర్తలు. ఈ కార్య క్రమంలో యన్ ఆర్ ఐ గల్ఫ్ కౌన్సిల్ మెంబెర్ కోడూరు వెంకట్ యన్ ఆర్ ఐ ప్రధాన కార్యదర్శి మల్లి మరోతు, కోశాధి కారి రాచూరి రేడి మోహన్, జనసేన నాయకుల, జిలకర మురళి,హరిరాయల్,ఎన్‌ఆర్ఐటడిపి కోఆర్డినేటర్స్, కొలపనేనిరమేష్, ముస్తక్ ఖాన్, ఓలేటి రెడ్డి చౌదరి, హేమంత్ రాయల్,శంకర్ యాదవ్, గుండె నాయుడు,మలిశెట్టిరవి, మహిళ నారాయణమ్మ, జనసేన ప్రసాద్, ఎన్‌ఆర్ఐ టడిపి కువైట్ సీనియర్ నాయకులు,కొల్లా నరసిం హనాయుడు, తుమ్మల రత్నం నాయుడు, బాబుపోలారపు,నెట్టెం ప్రసాద్, ధరూర్ చంద్ర,తదితరులు పాల్గొన్నారు



# రక్తదాన కార్యక్రమంలో సుండుపల్లి పోలీసులు



**సుండుపల్లి మేజర్ న్యూస్ :** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా అన్నమయ్య జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరంలో సుండుపల్లిపోలీసులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎస్సై రామకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు స్వచ్ఛందంగారక్తదానంచేశారు. సమాజంలోరక్తదానఆవశ్యకతఎంతోఉందని, యువత స్వచ్ఛందంగారక్తదానంచేసిఆదర్శంగానిలవాలనిఎస్సై రామకృష్ణ రెడ్డి అన్నారు.

# దిగువపల్లిలో ఘనంగా వాల్మీకి జయంతి



**నిమ్మనపల్లె మేజర్‌న్యూస్:** నిమ్మనపల్లి మండలం ముస్టూరు దిగువపల్లిలో వాల్మీకులు వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టకు ముఖ్య అతిధిగా హాజరైన వాల్మీకి నాయకులు మేకల విజయమోహన్ మాట్లాడారు. కొట్లాది ప్రజల ఆరాధ్యదైవాలు సీతారామచంద్రులపై రామాయణాన్ని రాశారన్నారు. కార్యక్రమంలో హరిబాబు, మేకల చంద్ర, భరత్, రాగిపిండి చంద్రమోహన్, విష్ణు, శంకర, సంతోష్ నాయకులతో పాటు వాల్మీకి యువత పెద్దఎత్తున పాల్గొన్నారు.

# జనసేన పార్టీకి కార్యకర్తలే పెద్దబలం

### – ఆ పార్టీ నాయకులు శ్రీరామ రామాంజనేయులు



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** కార్యకర్తలే జనసేన పార్టీకి బలమని ఆ పార్టీ మదనపల్లి నియోజకవర్గం నాయకులు శ్రీరామ రామాంజనేయులు పేర్కొన్నారు. శనివారం జనసేన పార్టీ కార్యకర్త సురేంద్ర కుమార్ జన్మదిన వేడుకలు స్థానిక బర్మావీధిలోనిపార్టీకార్యాలయంలోశ్రీరామరామాంజనేయులు,ఉమ్మడి చిత్తూరు జిల్లాల ప్రధాన కార్యదర్శి దారం అనిత,సీనియర్ నాయకులు దారం హరిప్రసాదుల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ నరేంద్ర కుమార్ జనసేన పార్టీ సిద్ధాంతాల పట్ల ఆకర్షితుడై పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నాడ న్నారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. పవన్ కళ్యాణ్‌స్ఫూర్తితో,ఆ భగవంతుడి ఆశీస్సులతో నరేంద్ర కుమార్ రాజకీ యంగా ఉన్నతస్థాయికిఎదగాలని,ఇలాంటిజన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలోఫీరన్‌సాబ్,ఆషరఫ్, గంగాధర్, నరేంద్ర,అనిల్, సోను,హర్ష,గోపి,కిరణ్,రెడ్డి ప్రసాద్ జనసైనికులు పాల్గొన్నారు.

# మహా ఋషి వాల్మీకి



**సిద్దవటం మేజర్‌న్యూస్ :** మహా ఋషి వాల్మీకి అని లైబ్రేరియన్ లక్ష్మి కొనియాడారు. శనివారం స్థానిక గ్రంథాలయంలో వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ లక్ష్మి మాట్లాడుతూ వాల్మీకి మొదట పేరు రత్నాకరుడు అనే వేటగాడిగా జీవనం సాగిస్తూ నారద మహర్షి బోధన వలన మానసికపరివర్తనచెందిమహారుషిగామారిరామాయణంగ్రంథాన్ని సంస్కృతంలోవ్రాశారనికొనియాడారు. ఈకార్యక్రమానికి హాజరైన ఉపాధ్యా యుడు డాక్టర్ హరి కొండయ్య మాట్లాడుతూ నేటి మానవులు కూడా ఏదైనా తప్పు మార్గంలో నడుస్తుంటే తమకు తాము ఆత్మ పరిశీలన చేసుకోని, పరివర్తన చెంది ఉత్తమ పౌరులుగా ఎదిగి సమాజానికి మేలు చేసే కార్యక్రమాలు చేయాలని చెప్పారు. కార్యక్రమంలోజిల్లాపరిషత్ఉన్నతపాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి...



**బి. కొత్తకోట, మేజర్ న్యూస్ :** బి కొత్తకోట నగర పంచాయతీలో శనివారం వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక జ్యోతిబస్టాండులోవాల్మీకి సంఘ నాయకులు వాల్మీకి మహర్షి చిత్రపటానికిపూలమాలవేసిజయంతిని ఘనంగానిర్వహించారు. కార్యక్రమంలో తంబళ్ల పల్లినియోజకవర్గం వాల్మీకి సంఘ అధ్యక్షుడు చావడి కిట్టన్న, వాల్మీకి సేవాదళ్ యువత రాష్ట్ర అధ్యక్షుడు తలారి మంజునాథ్, డాక్టర్ రెడ్డప్ప, మేస్త్రి సూరి, టైలర్ హరి, ప్రకాష్, నరసప్ప, అంజి, శీన, టైలర్ శంకర, వాల్మీకి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సుంకర శ్రీనివాస్‌కు సన్మానం




**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :** ఉమ్మడి కడప జిల్లా జనసేన ,తెలుగుదేశం కో- ఆర్డినేటర్ గా నియమితులైన కడపాజిల్లా జనసేన నాయకులు సుంకం శ్రీనివాసులుని ప్రొద్దు టూరు జనసేన నాయకులు కడప జనసేన కార్యాలయంలో సుంకర శ్రీనివాసులును శాలువ కప్పి పుష్పగుచ్ఛంఇచ్చితమఅభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలొ ప్రొద్దుటూరు నుండీ కడప జిల్లా కార్యక్రమాల కమిటీ సభ్యులు జీలన్ బాషా, పత్తి శివకళ్యాణ్ రెడ్డి, మంచాల సంజీవ్, శోయాబ్, ప్రసాద్ రామాజీ , లక్ష్మణ్ సింగ్ ఇతర జసేన సర్యకర్తాలు పాల్గొన్నారు.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
**మైదుకూరు నియోజకవర్గంలో**
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ
**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్
**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం, పెద్దమండ్యెం
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞలైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య
యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522


# హత్యలు చేసిన వారికి బెయిల్ : నిరపరాధికి జైలు

– అక్రమ కేసులకు భయపడేది లేదు – పుత్తా నరసింహారెడ్డి..

– పార్టీ బలోపేతానికి కృషి చేయండి – బాబుతో భవిష్యత్తు గ్యారంటీని ప్రజలకి తీసుకెళ్లాలి



**కమలాపురం మేజర్ న్యూస్ :** టిడిపి పార్టీని ప్రవేశపెట్టిన బాబుతో భవిష్యత్ గ్యారెంటీ విస్తృతంగా ప్రజలకి తీసుకువెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు కమలాపురం నియోజకవర్గం ఇన్చార్జి ఇంచార్జి పుత్తానరసింహారెడ్డి పిలుపునిచ్చారు, శనివారం సాయంత్రం కమలాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో పుత్తా నరసింహారెడ్డి మాట్లాడుతూ హత్యలు చేసిన వారికి సునాయాసంగా బెయిల్ దొరుకుతుంది, రాజకీయ కక్షతో నిరపరాధి చంద్రబాబును జైలుకు పంపారు బెయిల్ దొరకని పరిస్థితి రాష్ట్రంలో నెలకొంది, ప్రతి ఇంటికి వెళ్లి బాబుతో భవిష్యత్తు గ్యారంటీని ప్రజల్లోకి తీసుకు వెళ్లాలన్నారు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుంది అని వివరించాలన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం గ్యాస్ సిలిండర్లు పంపిణీ తదితర ఆరు నూతన పథకాలను ప్రజలకు తెలియజేయాలన్నారు అక్రమ కేసులకు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు బయపడరని అన్యాయంగా చంద్రబాబు నాయుడుని అక్రమ కేసులు పెట్టారన్నారు. నిజం –గెలవాలంటూ చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి చేస్తున్న యాత్రల ద్వారాప్రజలకువాస్తవాలు తెలుపుతున్నారు అన్నారు ఈ సమావేశంలో టిడిపి అనుబంధ సంఘాలు ఆరు మండలాల నుంచి వచ్చిన కన్వీనర్లు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..



# వికసిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు శిక్షణ



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :** స్థానిక సూపర్ బజార్ రోడ్ లో ఉన్న వికసిత ఫౌండేషన్ ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షురాలు శూలం లక్ష్మీదేవి ఆహ్వానం మేరకు రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి పిల్లల అభివృద్ధికి సాధికాతరకు ఉపాధి కల్పించే విధంగా అనేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి వారి జీవితాలలో వెలుగును నింపి చేస్తున్న కృషికి భాగంగా బిఎంఆర్ ఫౌండేషన్ ద్వారా కూడా మేము సహాయ సహకారాలు అందిస్తామని కావున మహిళలను వినియోగించుకోవలసినదిగా కోరారు ఈ సందర్భంగా వారు చేసిన సేవలు కొనియాడుతూ ఫౌండేషన్ సహకరించిన వ్యక్తులు అందరికీ కూడా అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంలో ఈ కార్యక్రమానికి మరో అతిథిగా టిటిడి పాలకమండలి మండలం మాజీ సభ్యులు చిప్పగిరి ప్రసాద్కూడాహాజరయ్యారుఅంతేకాకుండాయాదవసంఘం శిక్షణ కేంద్రంలో అభ్యసించిన మహిళలు అందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది ఇంకా ఈ కార్యక్రమంలో భాస్కర్ యాదవ్ సుబ్రహ్మణ్యం బాలసుబ్బయ్య ,రమణ, దీపిక, భారతి ,లక్ష్మి, బాలరాజు పాల్గొన్నారు.


## సూర్య పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...
ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
చిత్తూరు, తిరుపతి జిల్లాలు
7672042522
ఈ నెంబర్లకు సంప్రదించండి


# బ్యాంకు ద్వారా తక్కువ వడ్డీతో రుణాలు

– మైక్రో ఫైనాన్స్ బారిన పడకండి – మండల వెలుగు ఏపీఎం శైలజా దేవి

– స్వయం సహాయక సంఘాల మహిళలకు అవగాహన

**వల్లూరు మేజర్‌న్యూస్ :** స్వయం సహాయక సంఘాల మహిళలకు అవసరం ఉన్నవారికి బ్యాంకు ద్వారా తక్కువ వడ్డీతో రుణాలు మంజూరు చేయిస్తున్నామని వల్లూరు మండల వెలుగు ఏపిఎం శైలజ దేవి తెలిపారు, శనివారం మండల కేంద్రమైన వల్లూరులో స్వయం సహాయక సంఘాల మహిళలతో సమావేశం నిర్వహించారు. బ్యాంకు ద్వారా అంతర్గత ,సిఐఎఫ్ ,శ్రీనిధి, ఉన్నతి వంటి రుణాలను బ్యాంకు ద్వారా తక్కువ వడ్డీతో స్వయం శాఖ సంఘాలకు ఇవ్వడం జరుగుతుందన్నారు పొదుపు సంఘాల మహిళల అవసరాల మేరకు వారు అభివృద్ధి చెందేందుకు బ్యాంకు ద్వారానే పెద్ద ఎత్తున రుణాలు మంజూరు చేస్తున్నారన్నారు ఈ రుణాలు స్వయం శాఖ సంఘాల మహిళలకు గొర్రెలు మేకల పెంపకం పాడి పరిశ్రమ చిన్న చిన్న వ్యాపారాలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి అన్నారు ఇటీవల మండల కేంద్రమైనవల్లూరులోమైక్రోఫైనాన్స్ పేరుతో రుణాలు ఇస్తామంటూ చెప్పే వారి మాటలు విని స్వయం సహాయక సంఘాల మహిళలు మోసపోవద్దన్నారు అలాంటి ఫైనాన్స్ కంపెనీలు పెద్ద ఎత్తున వడ్డీలు రుణమంజూరుఛార్జీలువసూలుచేస్తారన్నారు ఇలాంటి మోసపూరిత రుణాలు ఇస్తామని తెలిపే వారి సమాచారం ఇవ్వాలని వారిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు రుణాలు ఇస్తామని చెప్పే మైక్రో ఫైనాన్స్ వారిపై స్వయం సహాయక సంఘాల మహిళలు జాగ్రత్త వహించాలన్నారు. సీసీలుచంద్రాయుడు,విశ్వనాథ్, ఆనిమేటర్లు, స్వయం సహాయక సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందులలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగ ఆధ్వర్యంలో స్థానిక డీఎస్పీ కార్యాలయంలో క్లీన్అండ్‌గ్రీన్‌కార్యక్రమంనిర్వహించారనికళాశాల ప్రిన్సిపాల్ డా.బి.శ్రీనివాసులు తెలిపారు. జాతీయ ఐక్యతా వారోత్సవాల సందర్భంగా శనివారం నాడు ఎన్.ఎస్.ఎస్. విద్యార్థినులు,అధ్యాపక బృందం మరియు స్థానిక డీఎస్పీ శ్రీ.వినోద్ కుమార్ వారి సిబ్బందితో కలిసి వారి కార్యాలయ ఆవరణంలో పిచ్చిమొక్కలనుతొలగించిపరిశుభ్రపరిచారు. ఈ కార్యక్రమానికి వైస్.ప్రిన్సిపాల్ ఎల్.సుధీర,పి.ఆర్.ఒ.డా.సి. బాల నారాయణ, ఎన్.ఎస్.ఎస్.పి.ఒ. డా.యు. శ్రీనీత, డా.కె. విజయలక్ష్మి, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినిలు పాల్గొన్నారు.



# ప్రజలతో మమేకమవుతున్న శ్రీరామ రామాంజనేయులు

– 10వ రోజుకు చేరిన ప్రతి ఇంటికి జనసేన కార్యక్రమం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ మదనపల్లి నియోజకవర్గం నాయకులు శ్రీరామ రామాంజనేయులు ఆధ్వర్యంలో జరుగుతున్న బ్రతికి ఇంటికి జనసేన కార్యక్రమం 10వ రోజుకు చేరుకుంది.జనసేన సీనియర్ నాయకులు దారం హరిప్రసాద్,ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీమతి దారం అనితలతో కలిసి ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళుతున్నారు.ఇందులో భాగంగా శుక్రవారం రాత్రి సిటియం పంచాయతీ దిగువ కాశీరావు పేట,ఎగువ కాశీరావు పేటలో ప్రతి ఇంటికి జనసేన కార్యక్రమం జరిగింది.పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి 30 మంది మహిళలు,యువకులు జనసేన పార్టీలో చేరారు.వీరందరికి శ్రీరామ రామాంజనేయులు జనసేన కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల కష్టాలు తీరాలంటే జనసేన – టిడిపి కూటమి అధికారంలోకి రావాలన్నారు.ఈ కూటమితోనే రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందన్నారు. వైకాపా అవలంబిస్తున్న విధానాలతో రాష్ట్ర ప్రజలంతా ఇబ్బంది పడుతున్నారని,వచ్చే ఎన్నికల్లో టిడిపి–జనసేనకు కూటమిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మదనపల్లె జనసేన నాయకులు, చంద్ర శేఖర్, పట్టణ ప్రధాన కార్యదర్శి కిరణ్,కుమార్ రెడ్డి,గుమ్మిశెట్టి గోపాలకృష్ణ, రామిశెట్టి నాగరాజు,తొక్కోల శివ,శంకర, గంగాధర, చిన్నరెడ్డి నాగరాజు, శ్రవణ్, రంగనాథ్, ఎల్లప్ప, సుధాకర్, రమేష్, శ్రీనివాసులు,ఈశ్వరయ్య మదనపల్లి మహిళా నాయకురాలు చామంతుల మల్లికా పాల్గొన్నారు.

## తంబళ్లపల్లి నియోజకవర్గంలో 2.14 లక్షల ఓటర్లు



తహసిల్దార్ శ్రీనివాసులు

**తంబళ్లపల్లి, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గంలో మొత్తం 2.14.560ఓట్లు నిర్ధారించినట్లు తహసిల్దార్ శ్రీనివాసులు విలేకరులకు తెలిపారు. ఇందులో పురుష ఓటర్లు 1,05,984 లక్షలు, స్త్రీల ఓటర్లు 1,08,566 లక్షలు, ఇతరులు పదిమంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో మండలాల వారీగా తంబళ్లపల్లి పురుషులు15,563 స్త్రీలు15,912 ఇతరులు ఇద్దరు ములకలచెరువు పురుషులు17,667 స్త్రీలు 18,305, పెద్దమండ్యం పురుషులు13,159. స్త్రీలు 13,254 ఇతరులు ఐదు మంది.పెద్దతిప్పసముద్రం పురుషులు19,869 స్రీలు19,994 ఇతరులు ఒకరు. కురబలకోట పురుషులు16,137 స్త్రీలు16,818 బి కొత్తకోట పురుషులు23,589 స్త్రీలు24,283 ఇతరులు ఇద్దరు మొత్తం 2,14,560 మంది ఓటర్లు గా గుర్తించినట్లు తెలిపారు.

## వాల్మీకి మహర్షి జీవితం స్ఫూర్తిదాయకం

– ఏబీసీ పౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** రామాయణ సృష్టికర్త వాల్మీకి మహర్షి అని,అయన జయంతిని పురస్కరించుకొని అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ జాతీయ ఉపాధ్యక్షులు,ఏబిసి ఫౌండేషన్ అధ్యక్షులు,లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.శనివారం ఈ సందర్భంగా అయన మాట్లాడుతూశ్రీరాముని చరిత్రను రసరమ్యంగా లిఖించి మనకు అందించిన మహర్షి వాల్మీకి అన్నారు. పండుగ వాతావరణంలోఅయనజయంతిని జరుపుకోవడం సంతో షంగా ఉందన్నారు. ఇందులో భాగంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.రామాయ ణం నేటి మానవాళి సన్మార్గంలో నడిపించే మార్గనిర్దేశ నమన్నారు.ప్రతి ఒక్కరూ అందులో స్ఫూర్తిని గ్రహించి అనుసరించాలనికోరారు.ధర్మం,సత్యంవైపుసమాజాన్ని నడిపించాలన్న వాల్మీకి మహర్షి ఆశయాన్ని కొనసాగిస్తామ్మన్నారు. రామాయణ మహాకావ్యాన్ని రచించిన మహర్షివాల్మీకి ప్రజల హృదయాల్లో ఎప్పటికి నిలిచి ఉంటారని పేర్కొన్నారు.

# ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ముఖ్యమంత్రి జగన్

– ఎమ్మెల్యే నవాజ్ బాషా కితాబు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** రాష్ట్రప్రజల శ్రేయస్సు కోసం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి పరితపిస్తున్నారని మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ బాషా పేర్కొన్నారు.శనివారం 8,9 వార్డులకు సంబంధించి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం 9వ వార్డు కౌన్సిలర్ పాల్ చంద్రశేఖర్,8వ వార్డు ఇంచార్జ్ పసుపు రవిల ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవాజ్ బాషా మాట్లాడుతూ తన తండ్రి స్వర్గీయ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన కోసం కృషి చేస్తూ సంక్షేమ పాలన అందిస్తున్నారని కొనియాడారు. నిరంతరం ప్రజలకు మంచి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డిని మరోసారి ఆశీర్వదిం చాలన్నారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ జింక వెంకటా చలపతి మాట్లాడుతూ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేరుస్తున్నాం న్నారు. కులమ తాలకు అతీతంగా సంక్షేమ పథకాల అమలు చేస్తూ అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుస్తు న్నారన్నారు.జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ఇంటి వద్దకే వైద్యసేవలు చేరవేస్తున్నామన్నారు.అనంతరం 9వ వార్డ్ కౌన్సిలర్ పాల్ చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రభుత్వ సేవలను ప్రజలు వద్దకే చేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిదేనన్నారు.సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఇంటికి రూ.5 నుండి 10 లక్షల వరకు లబ్ధి చేకూరుతుందన్నారు.ఇక ఎమ్మెల్యే నవాజ్ బాషా మదనపల్లి పట్టణాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తున్నారని,ప్రతి వార్డుకు నిధులు కేటాయించి మౌలిక సదుపాయాల కల్పనకు చొరవ చూపుతున్నారని కొనియాడారు.వచ్చే శాసనసభ ఎన్నికల్లో ముఖ్యమంత్రిని,ఎమ్మెల్యే నవాజ్ బాషాను మరోసారి గెలిపించుకుందామని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ కె.ప్రమీలా,డీఈ శిరీష,కౌన్సిలర్లు పి.రాజేష్, ఎస్.వి.రమణ,ఈశ్వర్ నాయక్, శ్రీనివా సులు, రామిశెట్టి శివయ్య,సుగుణ ఆంజ నేయులు, బొమ్మాడి రామకృష్ణారెడ్డి,రేణుకమ్మ,కో–ఆప్షన్ మెంబర్ శారదమ్మ,క్రిస్టియన్ సెల్ జిల్లా అధ్యక్షులు జాన్ బాబు,వైఎస్సార్ సీపీ కార్మిక విభాగం షరీఫ్ వైకాపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

– వీఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు పొదల నరసింహులు

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లె నియోజకవర్గం పరిధిలోని వాల్మీకిబోయ కులస్తులు పార్టీలకు అతీతంగా వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాలను వాల్మీకీ రిజర్వేషన్ సాధన సమితి (వీఆర్ఎస్ఎస్) అధ్యక్షులు పొదల నరసింహులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.శనివారం పట్టణంలోని చిత్తూరు బస్టాండ్ వాల్మీకి సర్కిల్‌లో వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పొదల నరసింహులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వాల్మీకిబోయలు దళితులుగా,గిరిజన జాతులుగా నేటికీ కొనసాగుతున్నప్పటికీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అందుకు భిన్నంగా స్వార్ధ రాజకీయ పార్టీలు తమ ఆధిపత్యం కోసం రెండు వర్గాలుగా విభజించి నేటికీ పాలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గత రెండుదశాబ్దాల పాటు వాల్మీకి బోయల హక్కుల సాధనకై గిరిజన జాతిగా ప్రకటించాలని చేస్తున్న పోరాటాల ఫలితంగా మహర్షి వాల్మీకి జయంతిని అధికారికంగా నిర్వహించాలని,గత ప్రభుత్వం ప్రకటించి అమలుచేయడంతో నేటికీ కొనసాగుతోందన్నారు. వాల్మీకి జయంతి రోజున సెలవుదినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.అనంతరం



ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షురాలు మాలతి మాట్లాడుతూ రాష్ట్రంలో వాల్మీకి బోయలను గిరిజనులుగా గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన కేబినెట్,అసెంబ్లీ తీర్మానాలపై కేంద్రంపై ఒత్తిడి చేసి రానున్న ఎన్నికలలోపు గిరిజనులుగా గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇందులో భాగంగా పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు బొగ్గిటి క్రిష్ణమూర్తి, మారా కృష్ణమూర్తి,ఉడుము శంకర,సరోజమ్మ,గౌరమ్మ,కమలమ్మ, గాయిత్రి, శ్రీనివాసులు,కమలాకర్,గిరిధర్,కాటినేని సూరి,శ్రీరాములు, మల్లికార్జున, ఈశ్వర్,రామకృష్ణ,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** రామాయణ సృష్టికర్త,ఆదికవి మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా వైఎస్సార్ జిల్లా జమ్మలమడుగు పాత బస్టాండ్ దగ్గర ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి బోయలందందరి వాల్మీకి జయంతి శుభాకాంక్షలు తెలిపిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్(లేపాక్షి) చైర్ పర్సన్ శ్రీమతి బడిగించల విజయలక్ష్మి ,బడిగించల చంద్రమౌళిజాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీత రాముల చరిత్రను రామాయణ రూపము లో అందించిన గొప్ప వ్యక్తి వాల్మీకి మహర్షి అని కొనియాడారు. రాష్ట్ర జనాభాలో 3 శాతం మంది బోయలు న్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బోయలకు తన మంత్రి వర్గం లో స్థానం ఇచ్చి గౌరవించిందన్నారు.బోయల సమస్యలు పార్లమెంట్ లో ప్రస్తావించేందుకు ఒక పార్లమెంట్ సభ్యున్ని కూడా లోక్ సభకు పంపడం జరిగిందన్నారు.బోయలనుఎస్సీలలోచేర్చాలనే న్యాయమైన డిమాండ్ ను ప్రభుత్వం పరిశీలనలో ఉందన్నారు.బోయలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.పలువురు వాల్మీకి సామాజికవర్గ నాయకులు పాల్గొన్నారు.

## 31న మైదుకూరులో ప్రజారక్షణ బేరీ బహిరంగసభ : కరపత్రాలు విడుదల చేసిన సిపిఎం నాయకులు

**మైదుకూరు మేజర్ న్యూస్ :** ప్రజాస్వామ్య పరిరక్షణ అసమానతలు లేని అభివృద్ధి కోసం సిపిఎం తలపెట్టిన ప్రజా రక్షణ బేరి బస్సు జాత31వ తేదీన మైదుకూరు చేరుకోనున్న నేపథ్యంలో బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నామని బహిరంగ సభను జయప్రదం చేయాలంటూ సిపిఎం మైదుకూరు మండల కమిటీ ఆధ్వర్యంలో నేడు సుందరయ్య నగర్ నందు కరపత్రాలు విడుదల చేశారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఎస్ఎం షరీఫ్ మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి హామీలుగాచెప్పిన ప్రత్యేక హోదా వెనుకబడిన ప్రాంతాలైన రాయలసీమ ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ, కడప జిల్లాకు ఉక్కుపరిశ్రమ, పోలవరం ప్రాజెక్టు పూర్తి తదితర ఏ ఒక్క హామీనిఅమలు చేయలేదని వారు దుయ్యబట్టారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి గుండెకాయ అయినా విశాఖ ఉక్కును తెగనమ్మాలి అనుకోవడం పోర్టులు,రైల్వేలనుఆదాని అంబానిలకు కట్టపెట్టాలనుకోవడం దుర్మార్గమని వారు పేర్కొన్నారు.ప్రభుత్వ రంగాన్ని తెగనమ్మి ప్రజల ఆస్తులను ఆధాని అంబానీలకు దోచిపెట్టడమే ధ్యేయంగా బిజెపి కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందని వారు ఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ బిల్లులు, ఆస్తి పన్నులు,చెత్తపన్నులు,తదితర అనేక రకాలైన భారాలను ప్రజల మీద మోపుతుందని విమర్శించారు,ఈ నేపథ్యంలో ప్రజలను చైతన్యవంతం చేయడంలో భాగంగ సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రజారక్షణభేరి యాత్రను నిర్వహిస్తుందని 30వ తేదీన కర్నూలు జిల్లా ఆదోనిలో ప్రారంభమవుతున్న బస్సు జాత 31వ తేదీ సాయంత్రం మైదుకూరు చేరుకుం టుందని ఈ సందర్భంగా సాయంత్రం 6 గంటలకు బద్వేల్ రోడ్డులోని షాపింగ్ కాంప్లెక్స్ దగ్గర బహిరంగ సభను నిర్వహించనున్నామని వారు తెలిపారు.ఈ బహిరంగ సభకు



మాజీ ఎమ్మెల్యే కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ ఎం,ఏ గఫూర్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి గారు రాంభూపాల్ రెడ్డి గారు తదితర రాష్ట్ర నాయకులతో పాటుసిపిఎం జిల్లా కార్యదర్శి జి, చంద్రశేఖర్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివ కుమార్ జిల్లాకమిటీ సభ్యులు ,వి.అన్వేష్ కే,సత్యనా రాయణ హాజరు కానున్నరని సభకు ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని సభను జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు గురవయ్య,బాలరాజు,సుధాకర్,జహంగీర్‌భాష లక్ష్మీదేవి, మేరీ,శివ, పోలయ్య హరి,తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కాంట్రాక్ట్- ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలనీ నిరసన




### మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్:** మున్సిపల్ కాంట్రాక్ట్- ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, సమాన పనికి- సమాన వేతనం చెల్లించాలని తదితర డిమాండ్లు పరిష్కారం చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు స్థానిక మున్సిపల్ మస్టర్ పాయింట్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. శనివారంఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి శేఖర్ సిఐటియు పట్టణ కార్యదర్శి దాసరి విజయ్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా చాలీచాలని నామమాత్రపు వేతనాలతో ఉద్యోగ భద్రత లేకుండా కార్మికులు దుర్భర జీవితాలు గడుపుతున్నారని, కార్మికులకు ఒక పే స్కేలు , డిఏ , ఇంటి అద్దె, గ్రాడ్యుటి, పెన్షన్ లేదని 5-6 ఏళ్లకు పెంచే అరకొర వేతనం తప్ప ఎటువంటి ఎదుగు బొదుగులేని బానిస బతుకులు బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో 8, 9 పి ఆర్ సి ల ప్రకారం కనీస వేతనం 3,900/-, 6,700/- అమలు చేశారని, 2014లో ప్రభుత్వ ఉద్యోగులకు మధ్యంతర భృతి చెల్లించిన సందర్భంలో మున్సిపల్ కార్మికులకు కూడా 1,600/- పెంచారని, 2013లో పిఆర్సి వేతనాలు మధ్యంతర భృతి కరువు భత్యం, హెచ్ఆర్ఏ అమలు చేసేందుకు 1615 ను జారీ చేశారని దీనిని సైతం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయలేదని, గత ప్రభుత్వం 10వ ప్రకారం 13,000/- చెల్లించవలసి ఉండగా 12,000/- మాత్రమే వేతనం ఇచ్చారని, ప్రస్తుత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం 11వ పిఆర్సి ప్రకారం 20,000/- చెల్లించవలసి ఉండగా 5,000/- తగ్గించి 15,000/- రూపాయలు మాత్రమే చెల్లిస్తూ కార్మికులను నిలువునా ముంచిందని, వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే 6 నెలల్లో కాంట్రాక్ట్ - ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని ప్రతిపక్షనేతగా అసెంబ్లీ సాక్షిగా పాదయాత్రలో ఇచ్చిన హామీని గుర్తు చేశారు. ఈనెల 21న 114వ జీవో ద్వారా 10,117 మంది కాంట్రాక్టు -ఉద్యోగులను రెగ్యులర్ చేస్తున్నట్టు ప్రకటించారని అందులో ఒక్క మున్సిపల్ కార్మికుడు కూడా లేరని తమను ఆప్కాస్ అనే బానిస వ్యవస్థలోకి నెట్టి పర్మినెంట్ కు అర్హులు కాదంటున్నారని ఆవేదన వ్యక్తం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి గారు స్పందించి పర్మినెంట్ చేయాలని లేని పక్షంలో రానున్న కాలంలో రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మెను నిర్వహించవలసి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో సిఐటియు జిల్లా జిల్లా కమిటీ సభ్యులు నాగన్న కోశాధికారి శివన్న , పట్టణ మున్సిపల్ యూనియన్ పారిశుధ్య కార్మికులు అందరూ పాల్గొన్నారు

# ఎస్ఆర్ఐటి కళాశాలలో లో ఘనంగా ఫ్రెషర్స్ డే



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** స్థానిక రూరల్ పరిధిలో సాయి రాజేశ్వరి ఇన్సుట్యూట్ ఆఫ్ టెక్నాలజి. ఇంజనీరింగ్ కళశాల యందు శనివారము ఫ్రెషర్స్ డే నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. ఈ సందర్భముగా నూతనముగా కళాశాలలో ప్రవేశాలు పొందిన డిప్లొమో, బి.టెక్, ఎంబీఏ మొదటి సం విద్యార్థులకు సీనియర్స్ స్వాగతం పలకడంసంతోషంగా వుంది అన్నారని, జూనియర్లు సీనియర్లతో సోదరభావం కల్గి వారి వల్ల విద్యకు సంబంధించిన విషయాలు తెల్సుకోవడం తో పాటు, క్రమశిక్షణ తో మంచి వాతావరణములో కోర్సు పూర్తి చేసుకోవాలరి కోరారు. ఛైర్మెన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి, కరప్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. వేంకటేశ్వరరెడ్డి, అకడమిక్ - డీన్ - డాక్టర్ వై రామసుబ్బారెడ్డి, హెచ్ఓడి లు, అధ్యాపకులు విద్యార్థిని, విద్యార్థులకు ఫ్రెషర్స్ డే శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరము విద్యార్థులు డాన్స్ లు, పాటలు ఉత్సాహంగా నిర్వహించారు.



# కరువు మండలాలను ప్రకటించి వలసలను నివారించండి

### - ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం



**మైదుకూరు మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఈ సంవత్సరం తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి. ముఖ్యంగా రాయలసీమతో పాటు ప్రకాశం ఉత్తరాంధ్ర జిల్లాల్లో కరువు చాయలు దారుణంగా ఉన్నాయి. ఇప్పటికే పలు జిల్లాల నుండి ఇతర రాష్ట్రాలకు గ్రామాలు గ్రామాలే వలసలు వెళ్తూ ఉన్నాయి. గ్రామాల్లోని అన్ని గడపలు మూసి వేయబడ్డాయి. నివారణ చర్యలు చేపట్టవలసిన రాష్ట్ర ప్రభుత్వం అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా కరువు మండలాలను ప్రకటించి ఈ కింది డిమాండ్లను పరిష్కరించాలని ఈరోజు మైదుకూరు అర్బన్ మరియు రూరల్ కేంద్రాల్లోని సచివాలయాలలో వినతి పత్రాలు సమర్పించారు. డిమాండ్లు. వ్యవసాయ కూలీపేదల కుటుంబాలకు నెలకు పదివేల రూపాయలు కరువు పెన్షన్ తో పాటు 35 కిలోల బియ్యము, నిత్యవసర సరుకులు ఇవ్వాలి.2. పేద విద్యార్థులకు అన్ని రకాల ఫీజులు రద్దు చేయాలి ,పేదల ఇండ్లకు వస్తున్న కరెంట్ బిల్లులను, బకాయిలను రద్దు చేయాలి.3. రైతులు వేసిన పంటలు ప్రభుత్వమే కొనుగోలు చేయాలి, నష్టపోయిన పంటలకు పంట నష్టం ఇవ్వాలి, అన్ని రకాల బ్యాంకు రుణాలు రద్దు చేయాలి.4. కరువు, వలసల నుండి రక్షించు కోవడానికి గ్రామీణ ఉపాధి హామీ చట్టం పనులను తక్షణమే ప్రారంభించాలి.5. కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి రాష్ట్రానికి ప్రత్యేక నిధులను కేటాయించి ఉపాధి హామీలో 200 రోజులు పని దినాలతో పాటు రోజు వేతనం 600 రూపాయలు ఇవ్వాలి.6. గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సమస్య పరిష్కారానికి తగిన నిధులుకేటాయి ంచాలి, రాయలసీమ జిల్లాల్లో నెలకొన్న తీవ్ర దుర్భిక్ష పరిస్థితుల నుంచి వ్యవసాయ కూలీలను, రైతులను ఆదుకోవాలి. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి పి. శ్రీరాములు,సీపీఐ ఏరియా సహాయ కార్యదర్శి ఏ.వి. శివరామ్, బి కే ఎం యు జిల్లా నాయకులు,షావలి, బి.వి. శ్రీనివాసులు ,బి డబ్ల్యూ ఎఫ్ ఏరియా నాయకులు బి.పిరయ్య, బి.వి. బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశ మహోత్సవంలో పాల్గొన్న బత్యాల



**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** శనివారం నాడు రాజంపేట పట్టణంలోని విద్యుత్ నగర్లో టిడిపి సీనియర్ నేత మాజీ కౌన్సిలర్ గుగ్గిళ్ళ చంద్రమౌళి సోదరుడు "గుగ్గిళ్ళ హరి" నూతన గృహప్రవేశ మహోత్సవంలో పాల్గొని వారిని వారి కుటుంబసభ్యులను శాలువాతో సత్కరించి తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి బత్యాల చంగల్ రాయుడుఈ కార్యక్రమంలో టిడిపి నేతలు పట్టణ అధ్యక్షుడు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, సింగనమల నాగార్జున, కోట శంకర్, జిలకర నాగేంద్ర, హరి ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రం పరిసరాల్లో పరిశుభ్రతకు చర్యలు చేపట్టాలి

### - ఆప్ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా



**వేంపల్లె మేజర్‌న్యూస్:** వేంపల్లె పంచాయతీ పరిధిలోని ఫక్కీర్ పల్లె అంగన్వాడీ కేంద్రం పరిసరాల్లో పరిశుభ్రతకు చర్యలు చేపట్టాలని ఆమ్ఆద్మీపార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా కోరారు. శనివారం స్థానికుల ఫిర్యాదు మేరకు ఆ పార్టీ నాయకులతో కలిసి అంగన్వాడీ కేంద్ర పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఒకవైపు చెత్తదిబ్బలు, మరోవైపు ఈగలు, దోమల మధ్య అంగన్వాడీ కేంద్రంలో చదువుతున్న విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని అంగన్వాడీ టీచర్ మరియు సంబంధిత అధికారులను సూచించినట్లు తెలిపారు. వెంటనే తగు చర్యలు తీసుకొని, పరిశుభ్రతకు చర్యలు చేపట్టాలని కోరినట్లు వివరించారు. అంగన్వాడీ కేంద్రంలో పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని, నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆప్ జిల్లా ఉపాధ్యక్షుడు దాదాపీర్, సమీర్, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటియూసి ఆవిర్భావ.. దినోత్సవాన్ని జయప్రదం చేయండి

### - జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ కెసి.బాదుల్లా

**వేంపల్లె మేజర్‌న్యూస్:** ఈనెల 31, ఏఐటియూసి 104వ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ కెసి.బాదుల్లా పిలుపునిచ్చారు. శనివారం వేంపల్లెలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూస్వాతంత్ర్య ఉద్యమంలో ఏఐటియూసి కీలక పాత్ర పోషించిందని, అలాగే కార్మిక చట్టాల ఆవిర్భావ రూపశిల్పి అయిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక రంగం పోరాడి సాధించుకున్న చట్టాలను కార్పొరేట్ సంస్థలకుఅనుకూలంగాలేబర్‌కోడ్స్‌తీసుకొచ్చికార్మికలగొంతులు నొక్కుతున్నాయనిఆవేదనవ్యక్తంచేశారు. ఈసమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడురామాంజనేయులు,వర్కింగ్‌ప్రెసిడెంట్‌దస్తగిరి,కోశాధికారి నాగేశ్వర రావు, నాయకులు ఆంజనేయులు, రవి, బ్రహ్మయ్య, హుస్సేన్ పాల్గొన్నారు.




# కర్నూలులో జోనల్ స్థాయి రొయ్యలు,చేపల ఫుడ్ ఫెస్టివల్



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్ :** కర్నూలులోని రావూరి గార్డెన్స్ నందు నవంబర్ 3,4,5 వ తారీకులలో జోనల్ స్థాయి (ఉమ్మడి కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల స్థాయిలో) రొయ్యలు చేపల ఫుడ్ ఫెస్టివల్ జరగనుందని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లోని తన చాంబర్ నందు జిల్లా కలెక్టర్ రొయ్యలు చేపల ఫుడ్ ఫెస్టివల్ కు సంబంధించిన పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రొయ్యలు మరియు చేపలు తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను ప్రజలందరికీ తెలి పేందుకు కర్నూలులో జోనల్ స్థాయి ఫుడ్ ఫెస్టివల్ జరగ నుందని తెలి పారు. ఈ ఫిష్ ఫెస్టివల్ ను అన్నమ య్య జిల్లా ప్రజలందరూ సందర్శించి చేపలు ప్రాన్స్ తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలనుతెలుసుకొని తమ తమ భోజనంలో వీటిని భాగంగా చేసుకోవాలని సూచించారు. జిల్లా మత్స్యశాఖఅధికారిసుస్మిత మాట్లాడుతూ అన్న మయ్య జిల్లా ప్రజలకు రొయ్యలు చేపల లో ఉండే పోషక విలువల గురించి అవగాహన కల్పించేందుకు ఫుడ్ ఫెస్టివల్ ని కర్నూలులోని రావూరి గార్డెన్స్ నందు నిర్వహించడం జరుగు తోందని, జిల్లా ప్రజలందరూ దీనిలో భాగస్వామ్యం కావాలని తెలిపారు. రొయ్యలు మరియు చేపల మీద అవగాహన సమావేశాలు నిర్వహిస్తారని, ప్రజలందరూ అటువంటి సమావేశాలలో పాల్గొనాలని తెలిపారు

# రామాయణాన్ని లోకానికి పరిచయం చేసిన ఆదికవి వాల్మీకి

## -వాల్మీకి విగ్రహ విష్కరణలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** సామాన్య ధర్మాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ సమాజంలో మానవతా విలువలు పెంపొందటానికి దోహదం చేసిన మహోన్నతుడు వాల్మీకి మహర్షి అని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లాఅధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం రాయచోటి పట్టణంలోని బస్ స్టాండ్ మార్గంలో వాల్మీకి విగ్రహావిష్కరణ మరియు జయంతి వేడుకలును వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష ,కౌన్సిలర్లుతో కలసి శ్రీకాంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వాల్మీకి విగ్రహాన్ని అవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రామాయణాన్ని లోకానికి పరిచయం చేసిన ఆదికవి, వేదాంతి,తపస్వి, దార్శనికుడు వాల్మీకి మహర్షి అని అన్నారు.రామాయణ మహాకావ్యాన్ని రచించడం ద్వారా సీతారాముల సద్గుణాలును, గొప్పదనాన్ని చెప్పడంతో పాటు ఆదర్శవంతమైన జీవితం, కుటుంభ విలువల నుంచి పాలనా సూత్రాల వరకు ,సమాజ శ్రేయస్సు కు అవసరమైన ఎన్నో జీవనసూత్రాలను తెలియచేసిన వాల్మీకి మహర్షికి మనమందరం రుణపడి ఉన్నామన్నారు. రామాయణం సామాజిక నీతిని బోధిస్తుందని, భారత లౌక్యం నేర్పిస్తుందన్నారు.వాల్మీకి మహర్షి 24 వేల శ్లోకాలుతో, ఏడు కాండములుతో మానవాళికి అద్భుతమైన రామాయణంకావ్యాన్ని అందిచారన్నారు. వాల్మీకులును ఎస్ టి లో చేర్చే అంశంపై కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం చర్చిస్తోందన్నారు. వాల్మీకులకు ప్రత్యేకంగా సీఎం జగన్ కార్పొరేషన్ ఏర్పాటుచేసి వారిసంక్షేమానికి కృషి చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.వాల్మీకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు.వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని ముఖ్యమంత్రి జగన్ ఆదేశించడం హర్షదాయకమన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి వాల్మీకి జయంతి శభాకాంక్షలు తెలిపారు.

**ఎంఎల్ఏకు సత్కారం:** ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డిని వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు ఆధ్వర్యంలో వాల్మీకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఫయాజర్ రెహమాన్, కౌన్సిలర్లు గువ్వల లక్ష్మీదేవి, కసిరెడ్డి వెంకట నరసింహా రెడ్డి, రియాజ్, గౌస్ ఖాన్, ఫయాజ్ అహమ్మద్, షబ్బీర్,సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, సుగవాసి శ్యామ్,పిఆర్‌టియు రాష్ట్ర గౌరవాధ్యక్షుడు శ్రీనివాసరాజు,బిసి సెల్ విజయభాస్కర్,లక్కిరెడ్డిపల్లె బిసి నాయకుడు విజయభాస్కర్,జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు చుక్కా అంజనప్ప, గువ్వల జగదీష్ ,జావీద్,అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## 17వ విడత సామాజిక తనిఖీకి ఓపెన్ ఫోరం




**వేంపల్లె మేజర్ న్యూస్:** ఉపాధి హామీ పథకానికి సంబంధించి 17వ విడత సామాజిక తనిఖీకి ఓపెన్ ఫోరం నిర్వహించినట్లు డ్వామా అడిషనల్ పీడీ నాగరత్నమ్మ తెలిపారు. శని వారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఆవరణంలో మండల అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఓపెన్ ఫోరం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మండల వ్యాప్తం గా దాదాపు రూ. 11. 50 కోట్లు ఉపాధి హామీ పథకానికి సంబంధిం చి 1725 పనులు చేపట్టామన్నారు. అందులో సామాజిక తనిఖీ విభాగం పరిశీలించి, రిపోర్ట్ సమర్పించారు. కొన్ని పనులకు సంబంధించి ఉపాధి కూలీల నుంచి రూ. 14229 లను రికవరీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి ఎమ్.రవికుమార్ రెడ్డి, క్లస్టర్ ఏపిడి సుబ్బారెడ్డి, స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి, ఎంపిడిఓ మల్లికార్జునరెడ్డి, పిఆర్ ఏఈ శ్రీనివాసులు, హౌసింగ్ ఏఈ సుబ్రమరెడ్డి, రైతులు, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధుల పట్ల అవగాహనా కార్యక్రమం



**కలసపాడు మేజర్ న్యూస్ :** బి. కోడూరు మండలంలో కేజీబీవీ స్కూల్స్ కాలేజీ, హాస్టల్ యందు జాతీయ కీటక జనిత వ్యాధుల పట్ల నియంత్రణ, మరియూ ముఖ్యముగా, మలేరియా, డెంగీ, ఫైలేరియా, చికెన్ గునియా, వైరల్ ఫీవర్స్, మొదలగు జ్వరాలపై పిల్లలకు, అవగాహన కార్యక్రమాన్ని, సబ్ యూనిట్ ఆఫీసర్, టి. నరసింహా రెడ్డి, నిర్వహించడం జరిగినది,ఈ కార్యక్రమం లో హెల్త్ సూపర్ వైసర్, జాన్ విలియం, ఎం ఎల్ హెచ్ పి , ప్రియదర్శిని, ఆశా రమాదేవి, కేజీబీవీ , ఏఎన్ఎం, విజయ, స్కూల్స్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, పిల్లలు పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి విద్యార్థులు కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు

## ప్రమాదాల నివారణకు చర్యలు



**ములకలచెరువు,మేజర్ న్యూస్:**ములకలచెరువు మండలంలోని జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు అన్నమయ్య జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు ఆదేశాల మేరకు సీఐ తమ్మిశెట్టి మధు సూచనల మేరకు ఎస్సై గాయత్రి జాతీయ రహదారిలో ప్రమాద స్థలాల గుర్తించి శనివారం అక్కడక్కడ స్టాపర్స్ ని ఏర్పాటు చేశారు. ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా సీఐ మధు మాట్లాడుతూ రహదారి భద్రతలో భాగంగా వాహనాల వేగం నియంత్రణ, ప్రమాదాలు జరగకుండా స్టాపర్లు ఉపయోగ పడతాయి. వాహన చోదకులు రహదారి నియమాలను పాటించాలని, ప్రమాదాల నియంత్రణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతీ ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గాయత్రి, ఏఎస్ఐలు భాస్కర్ నాయక్,నజీర్ భాష,హెడ్ కానిస్టేబుల్ మనోహర్, రమణ, విజయ్ కుమార్,సిబ్బంది హరి,మహేష్,నాగిన్ పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమను సందర్శించిన జిల్లా జడ్జి




**రామాపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని బండపల్లి పంచాయతీ ప్రేమాలయం వృద్ధాశ్రమను శనివారం జిల్లా అదనపు ఐదవ జడ్జి ఎస్ కృష్ణన్ కుట్టి సందర్శించి వృద్ధులకు పండ్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు వృద్ధాశ్రమ పరిసరాలను పరిశీలించారు వృద్ధులకు రావలసిన బెనిఫిట్స్ ఏమైనా ఉంటే వారికి అందే విధంగా సహకరిస్తాన్నారు పెన్షన్లు రేషన్ అందేవిధంగా చేస్తామన్నారు వృద్ధాశ్రమంలో వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఆయన వెంట కోఆర్డినేటర్ సుబ్బయ్య వృద్ధాశ్రమం మేనేజ్మెంట్ ధర్మేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సారా, కర్ణాటక మద్యం అమ్ముతున్న ఇద్దరు అరెస్ట్



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :**కర్ణాటక మద్యం, నాటు సారా అమ్ముతున్న ఇద్దరిని మదనపల్లి సెబ్ సీఐ శ్రీహరిరెడ్డి శనివారం అరెస్టు చేశారు. నిందితుల అరెస్టుకు సంబంధించి సీఐ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. మదనపల్లి మండలం, నారమాకుల తాండాకు చెందిన దొరస్వామి నాయక్ భార్య తిరుపాలమ్మ 60 లీటర్ల సారా నక్కల దీన్నే వద్ద అమ్ముతుండగా అరెస్టు చేశామన్నారు. మరో కేసులో కొత్తకోటలో దాడిచేసి అక్రమంగా కర్ణాటక మద్యం అమ్ముతున్న నారాయణమ్మ వద్ద 57 టెట్రా ప్యాకెట్లు సీజ్ చేసి ఆమెను కూడా అరెస్టు చేశామని సీఐ మీడియాకు తెలిపారు.

## భాజపా ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి

మదనపల్లె,మేజర్ న్యూస్ : బి.జె.పి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు స్థానిక చిత్తూరు బస్టాండు కూడలిలోని వాల్మికి విగ్రహానికి బి.జె.పి పట్టణ మాజీ అధ్యక్షులు బర్నేపల్లి రవి కుమార్,రాజంపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల కృష్ణమూర్తిల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.శనివారం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ భారత సంస్కృతికి,సంప్రదాయాలకు రామయణం మహాకావ్యం నుంచి ఎన్నో ఆదర్శలను నేటి నరేంద్ర మోడి ప్రభుత్వం అనుసరిస్తుందని పేర్కొన్నారు.వాల్మికి మహర్షి అందించిన సామాజిక సమానత్వం,సద్భావన కేంద్ర ప్రభుత్వం అలోచన విధానాలు మాననీయ విలువలు,నరేంద్ర మోడీ ఆదర్శంగా తీసుకోని ముందుకు సాగుతొందన్నారు.అదేవిధంగా అయోధ్యలో భవ్య రామ మందిరం వాల్మికి మోమోరియల్ భవన్ నిర్మిస్తున్న ఘనత నరేంద్రమోదీ అని తెలిపారు.అదేవిధంగా 2019లో బిజెపి ఆంధ్రప్రదేశ్ లోని వార్మికులను ఎస్టి జాబితాలోకి పునరుద్దరిస్తామని స్పష్టంగా హామి ఇవ్వడం జరిగిందని చెప్పారు.2024 ఎన్నికల్లో అధికారంలోకి వస్తే ఆ హామీని ఖచ్చితంగా బి.జె.పి అమలు చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బి.జె.పి నాయకులు డాక్టర్ అజ్మతుల్లా ఖాన్,మదనపల్లె అసెంబ్లీ కన్వీనర్ భగవాన్,సమాచార హక్కు జిల్లా కన్వీనర్ దినేష్,ముక్కంటి వేణు,డి.ఆర్.జగదీష్,పూల నాగరాజు,బాల సుబ్రమణ్యం,కొండయ్య,వెంకటేష్,కుమారి భవాని,మధు,శ్రీరాములు, మల్లిఖార్జున,యుటిఐ మధు,పిల్లస్వామి నాయక్,అమర్నాథ్ రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివనంది, నాట్య మయూరి అవార్డుల గ్రహీత గుజ్జల హేమాశ్రీ

**రాయచోటి మేజర్ న్యూస్:** త్రినేత్ర నృత్యాభిషేకం కార్యక్రమంలో సిటిజన్స్ వెల్ఫేర్ ఫోరం ఫ్రైడ్ ఇండియా కల్చరర్స్ వారు అక్టోబర్ 15న శ్రీకాళహస్తి వివిఎస్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన "నేషనల్ లెవెల్ దసరా డాన్సింగ్ ఫెస్టివల్" నృత్య పోటీలలో అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి నుండి మణి డి.జె డాన్స్ అకాడమీ నుండి పోటీలో పాల్గొన్న గుజ్జల హేమాశ్రీ, "శివనంది అవార్డుతోపాటు నాట్య మయూరి మెరిట్ సర్టిఫికెట్, షీల్డ్స్ అందుకున్న సందర్భంగా మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు అవార్డులు పొందిన గుజ్జల హేమాశ్రీ, ని శనివారం తన కార్యాలయంలో శాలువ కప్పి ,సన్మానం చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ కళాకారులు గా జన్మించడం పూర్వజన్మ సుకృతమని విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు అన్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రపంచం ఒక పెద్ద యుగం కవిత్వం ఒక తీరని దాహం అన్నాడు మహాకవి శ్రీశ్రీ. కవిత్వమే కాదు ప్రతిదీ తీరనీ సాహమే. తాగే కొద్ది దాహమెక్కువైనట్లు కళా రాధన చేసే కొద్ది ఇంకా ఏది చేయాలి సాధించాలన్న తపన కళాకారులలో పెరుగుతూ ఉంటుందని ఆయన అన్నారు. హేమశ్రీ తమ కళా నైపుణ్యం, ప్రావిణ్యం తో మహా నగరాలలో, పట్టణాలలో ప్రదర్శనలు ఇచ్చి ప్రజలచే మన్ననలు పొంది ప్రభుత్వ సంస్థల నుండి అవార్డులు రివార్డులు అందుకోవాలని కోరుకున్నారు.

## దూదేకుల కులస్తులకు చట్ట భద్రత కల్పిస్తూ జీవో జారీ చేయాలి

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:**దూదేకుల కులస్తులకు చట్ట భద్రత కల్పిస్తూ జీఓ జారీ చేయాలని నూర్ బాష ముస్లిం మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సుంకేసుల ఖాదర్ బాష కోరారు. శనివారం ఈ విషయమై ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ దూదేకుల పేరు ప్రక్కన దూదేకుల ముస్లిం అని పేర్కొనడంతో పాటు కుల వివక్షకు గురవుతున్న తమకు చట్ట భద్రత కల్పిస్తూ జీఓ జారీ చేయాలని కోరారు. తమకు, తమ పిల్లలకు టిసిలలో కూడా హిందూ దూదేకుల, ముస్లిం దూదేకుల అని రెండు రకాలుగా రాస్తున్నారని తాము పూర్తిగా ఇస్లాం ఆచారాలే పాటిస్తున్నామని వివరించారు. కావున తమ ఉప కులాల పేర్ల ప్రక్కన ముస్లిం అనే పదం వుండేలా చూడాలని కోరారు.

## ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయండి

**బి. కొత్తకోట, మేజర్ న్యూస్ :** ఏఐటీయూసీ 104వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ సీనియర్ నాయకులు బషీర్ ఖాన్, తంబళ్లపల్లి నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శి ఎస్ సలీం బాషా, బి వేణుగోపాల్ రెడ్డిలు కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ 1920 అక్టోబర్ 31వ తేదీన స్థాపించడం జరిగిందన్నారు. భారతదేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటాలు చేసి భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటీయూసీనని, భారతదేశ స్వాతంత్రం కొరకు ఉద్యమం చేయు సమరయోధుల నాయకత్వంలో సంఘటిత అసంఘటిత కార్మికుల కోసం పోరాటం చేసి ఎన్నో కార్మిక చట్టాలను సాధించడంలో రూపొందించడం లోనూ కీలక పాత్ర పోషించిందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు పి. ఆదినారాయణ, ఎండి షఫీ, గంగులప్ప, జోహార్ బాబు, రమేష్, కృష్ణమూర్తి, లక్ష్మన్న, భాష, సోము, రెడ్డప్ప, అల్లా బక్సు, కృష్ణప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ఈ క్రాప్ బుకింగ్ పై రైతులకు అవగాహన ఉండాలి

**చిట్వేలి మేజర్‌న్యూస్:**అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో మండల వ్యవసాయ శాఖ అధికారి శేఖర్ మాట్లాడుతూ మండలంలో ఈ క్రాప్ బుకింగ్ అత్యంత సమర్థవంతంగా ఎక్కడా కూడా తప్పులు జరగకుండా తమ సిబ్బంది చేయడం జరిగిందని ఆయన తెలియజేస్తూ మండలం మొత్తం 2318 మంది రైతులుఉండగా 5840 ఎకరాలు పంట ఆన్లైన్లో నమోదు చేయడం జరిగిందని ా పంటను ఆన్లైన్లో బుక్ చేసుకోవాలి అని కోరడం జరిగింది